# మహానాడు

జనం గుండె చప్పుడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 29, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఎంపీ కేశినేని చిన్నిని కలిసిన యువనేత బోడేపూడి విఘ్నేష్



విజయవాడ, మహానాడు: పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని)ను మహానాడు మీడియా అధినేత బోడేపూడి వెంకట సుబ్బారావు(బీఎస్ఆర్) తనయుడు యువనేత బోడేపూడి విఘ్నేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ ఎంపీ కార్యాలయంలో చిన్నికు పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతరం తాజా రాజకీయ పరిణామాలు, అమరావతి రాజధానిలో యువతకు ఉద్యోగావకాశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ మహానాడు మీడియా ఆధ్వర్యంలో ఈ పేపర్, యూ ట్యూబ్ ఛానల్ తక్కువ కాలంలో బాగా ప్రాచుర్యం పొందాయని కొనియాడారు. రాబోయే రోజుల్లో యువత రాజకీయాల్లోకి వచ్చి చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.




# కోటలో కోవర్టులు?

మహానాడు ఫోకస్

- సీఎంఓలో వైసీపీ చెవులు?
- సీఎంఓలో లీకు వీరులు?
- పేర్ని వ్యాఖ్యలతో బట్టబయలు
- సీఎంఓలో పేర్నికి ఉప్పందించింది ఎవరు?
- అక్కడ ఎవరున్నారో కూడా చెప్పేసిన పేర్ని
- వైసీపీ కోవర్టులు సీఎంలో ఉన్నారా?
- బాబు ఏమన్నారో చెప్పిన వైనం
- ఎవరూ లేకపోతే పేర్లతో సహా ఎలా తెలుస్తాయంటున్న పార్టీ వర్గాలు
- పేర్ని వ్యాఖ్యలపై నోరెళ్లబెట్టిన టీడీపీ సీనియర్లు
- తన భార్యపై కేసు పెట్టవద్దని బాబు చెప్పారని పేర్ని సంకేతాలు?
- సీఎంఓ ప్రక్షాళన అవసరాన్ని స్పష్టం చేసిన పేర్ని వ్యాఖ్యలు
- సీఎంఓలో జగన్ బాధితులు లేరంటున్న నాయకులు
- ఇక ఇలాగైతే సీఎంఓలో ఎవరిని నమ్మాలి?
- కూటమిలో 'పేర్ని' ప్రకంపనలు


(మార్తి సుబ్రహ్మణ్యం)

ముఖ్యమంత్రి కార్యాలయం అంటే ఒక కోట. అందులో పాలనాపరంగా తీసుకునే నిర్ణయాలు, చర్చలు బయటకు రావు. కానీ విపక్ష పార్టీకి చెందిన ఒక మాజీ మంత్రి.. సీఎంఓలో స్వయంగా ముఖ్యమంత్రి తన గురించి ఏం మాట్లాడారు? ఆ సమయంలో ఏ అధికారులున్నారు? మంత్రులెవరున్నారన్నది పూసగుచ్చినట్లు, స్వయంగా తేను అక్కడ ఉండి చూసినట్లుగా మీడియాకు చెప్పారంటే.. దాని అర్ధం, సీఎంఓ బలంగా ఉన్నట్లా? బలహీనంగా ఉన్నట్లా? సీఎంఓలో కోవర్టులు ఉన్నట్లా? లేనట్లా? మరిప్పుడు ముఖ్యమంత్రి ఎవరిని నమ్మాలి?.. అంటే దానర్ధం ముఖ్యమంత్రి దగ్గర, ఆయన కోసం అంకితభావంతో పనిచేసే వారు లేరన్నట్లే కదా?... పీకల్లోతు కేసుల్లో మునిగిన మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యల తర్వాత, టీడీపీ-కూటమి వర్గాల్లో తెరపైకి వస్తున్న సందేహాలివి.

తన భార్యపై కేసు పెట్టవద్దు. ఆడవారిపై కేసులెందుకు? మీకు తల ఉందా? అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా ఒక మంత్రినుద్దేశించి వ్యాఖ్యానించారని, ఆ సమయంలో అక్కడ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహా, కొందరు అధికారులు కూడా ఉన్నారంటూ.. మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమక్షంలో చేసిన వ్యాఖ్యలు, సీఎంఓ డొల్లతనాన్ని బయట పెట్టాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"నా భార్య జయసుధ, నాకొడుకు, నాపై కేసులు పెట్టి లోపలవేయాలని ఒక మంత్రి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. తల్లకిందులు తపస్సు చేస్తున్నారు. ఈమధ్య ఆ మంత్రిగారు సీఎం చంద్రబాబు నాయుడు గారు వెళుతుంటే, నా భార్యపై కేసు పెట్టిలోపల వేయాలని అన్నాడు. ఏమాటకామాటకు ఇక్కడ చెప్పుకుని తీరాలి. అందుకు బాబుగారు.. ఏమయ్యా నీకైమేనా మైండు చెడిందా? ఇంట్లో ఆడవాళ్లను అరెస్టులు చేయడమేంటి? ఆడవాళ్లను కేసుల్లో ఎందుకు ఇరికిస్తారు? మన టార్గెట్ పేర్ని నాని. వాడిని వేసేయండి. నీకు కక్ష ఉంటే వాడి కొడుకును కూడా వేసేయండి. కానీ ఇంట్లో ఆడవాళ్లమీద ఏంటయ్యా కేసులు? తప్పుడు పనులని నడుచుకుంటూ

మిగతా.. 2లో







## కొత్త బాస్ ఎవరు?

- సీఎస్ రేసులో సాయిప్రసాద్, విజయానంద్
- కేంద్ర స్థాయిలో సుమిత్రా దావ్రా ప్రయత్నాలు
- రంగంలో సిసోడియా కూడా
- విజయానంద్‌కే ఖరారంటూ వార్తలు
- 'షిర్డిసాయి మహత్యం' అంటూ సోషల్‌మీడియాలో వ్యంగ్యాస్త్రాలు
- బడా కాంట్రాక్టర్లు రంగంలోకి దిగారంటూ గుసగుసలు
- అదానీ, షిర్డిసాయికి లబ్ధి చేకూర్చిన వారికి సీఎస్ ఇస్తారా? అంటూ పార్టీ వర్గాల్లో పెదవి విరుపు
- జగన్ జమానాలోనూ వెలిగిపోయిన విజయానంద్, సాయిప్రసాద్
- విద్యుత్, సోలార్ ఒప్పందాల్లో కీలకపాత్ర
- కమ్మవర్గం అయినందున సాయి ప్రసాద్‌కు ఇచ్చేందుకు భయపడవచ్చన్న ప్రచారం
- అందుకే బీసీ అయిన విజయానంద్‌కు ఇస్తారంటూ చర్చ
- మధ్యలో సుమిత్రా దావ్రాకు ఇచ్చినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదంటున్న సచివాలయ వర్గాలు







(సుబ్బు)

ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరిని నియమించనున్నారన్న అంశంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి పదవీకాలం ముగియడంతో, కొత్త బాసును ఈ వారంలోనే ఈ నెలాఖరులోగా నియమించాల్సి ఉంది. అయితే ఇప్పటి సమాచారం ప్రకారం.. సీఎస్ రేసులో స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా ఉన్న విజయానంద్, సాయిప్రసాద్ మధ్య పోటీ తీవ్రంగా ఉంది. తాజాగా బీసీ యాదవ వర్గానికి చె ందిన విజయానంద్‌కే, సీఎస్ పదవి ఖరారయిందన్న ప్రచారం జరుగుతోంది. కాగా వీరిద్దరి మధ్య పోటీ తీవ్రంగా ఉండి, కులసమీకరణల తలనొప్పి ఎదురైతే.. కేంద్ర సర్వీసులో ఉన్న సుమిత్రా దావ్రాకు సైతం అవకాశం లేకపోలేదని ఐఏఎస్ వర్గాలు చెబుతున్నాయి.

మిగతా.. 2లో



## ఇక 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్

- 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం
- 108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా ఇకపై రూ.4వేలు
- అందుబాటులోకి కొత్తగా 58 మహాప్రస్థానం వాహనాలు
- నాణ్యమైన వైద్యం కోసం ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం
- ప్రతి మండలంలో జన ఔషధి స్టోర్స్ ఏర్పాటు
- ప్రివెంటివ్ హెల్త్ కేర్‌కు ప్రాధాన్యం ఇచ్చేలా వైద్య శాఖ ప్రణాళికలు
- వైద్య ఆరోగ్య శాఖపై శనివారం సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

అమరావతి,మహానాడు: రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య ఆరోగ్య శాఖను మళ్లీ గాడిన పెట్టి.... పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై శనివారం సీఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్

మిగతా.. 9లో



## రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం

- ప్రముఖుల చిత్రాలు-చరిత్రతో వినూత్నంగా అసెంబ్లీ కేలండర్
- ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి,మహానాడు: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులైన తెలుగు ప్రముఖులను స్మరించుకునేలా 2025వ సంవత్సరానికి రూపొందించిన నూతన కేలండర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లిలోని నివాసంలో ఆవిష్కరించారు. కేలండర్లో ప్రచురించిన ఒక్కో ప్రముఖుడి గొప్పతనాన్ని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో మరోసారి గుర్తుచేశారు. 'సైమన్ గో బ్యాక్' అంటూ తెల్లదొరలను ఎదిరించి స్వాంతంత్ర్య ఉద్యమంలో తెగువ చూపిన తెలుగు ధీరుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు భారత రాజ్యాంగ రచనలోనూ అంతే చొరవ కనబరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

శ్రీ టంగుటూరి రాజ్యాంగంలోని ప్రధానమైన స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాలను రూపొందించడంలో

మిగతా.. 2లో

### 5 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు

- కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం యేడాదిలోనే సాధించిన అద్భుత విజయం
- ముఖ్యమంత్రిచొరవ, నా కృషికి దక్కిన ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు
- తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించే రోజు
- ఆర్ఆర్ఆర్ తెలంగాణ బిడ్డల భవిష్యత్తుకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది
- రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: ఆర్ఆర్ఆర్ కోసం ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి అనేక సార్లు కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు సమర్పించాను. 2017 లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించినా.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వెనకబడ్డ పనులు. 2023 డిసెంబర్ లో పదవీ చేపట్టిన నాటి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు కోసం

మిగతా.. 2లో

## శతకొట్టిన విశాఖ కెరటం నితీష్

- శహభాష్..నితీష్ అంటూ ప్రశంసలు
- ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ 25 లక్షల నజరానా
- చంద్రబాబు ప్రశంసల జల్లు
- మెచ్చుకున్న సచిన్ టెండూల్కర్
- లేచి నిలబడి చప్పట్లు కొట్టిన సహచరుడు
- విశాఖ కుర్రోడికి నీరాజనం




హైదరాబాద్, మహానాడు: మెల్‌బోర్న్ మైదానంలో విశాఖ యువ కెరటం పడిలేచింది. భారత్ కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో.. విశాఖ యువ క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డి ఆసీస్‌పై జరిగిన టెస్టులో విరుచుకుపడి, 'శతక్కొట్టి'న వైనం తెలుగువారిని తెగ సంతోషపెట్టింది. సచిన్ తర్వాత అతి

మిగతా.. 2లో



మౌన మునికి కన్నీటి వీడ్కోలు

03



పవన్ పర్యటనలో నకిలీ ఐపిఎస్ హల్‌చల్

03




ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేర్పులు చేయాలి

03

## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

- జనవరి 7న విచారణకు రండి!




హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచల నం సృష్టిస్తుంది. ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. 2025 జనవరి 7 న ఈడీ విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ సహా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్‌ఎం డీఏ మాజీ చీఫ్ ఇంజనీర్

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 29, డిసెంబర్ 2024

# కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి..)

బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3 తేదీల్లో విచారణ కు రావాలని నోటీసులో పేర్కొంది.

ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది. పెమా నిబంధనలు ఉల్లంఘన జరిగినట్లు ఇప్పటికే గుర్తించిన ఈడీ. FEOకు 55 కోట్లు నగదు బదిలీ , ఆర్థిక పరమైన అవకత వకలు జరిగినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేసింది. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివే యాలని కోరుతూ కేటీఆర్ ఈ నెల 21న హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఆ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఈ నెల 30వ తేదీ వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విచారణ కొనసాగించవచ్చని పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ, పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం.. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై మరోసారి విచారణ చేప ట్టిన హైకోర్టు.. కేసు విచార ణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో 'కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని' ఏసీబీ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని కేటీఆర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం సమయం కోరగా.. విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

అదేవిధంగా ఈ నెల 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని, పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

# శతక్కొట్టిన విశాఖ కెరటం నితీష్

(మొదటిపేజీ తరువాయి..)

చిన్న వయసులో సెంచరీ సాధించిన మూడవ క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన నితీష్ .. ఆసీస్‌పై చెలరేగిన దృశ్యాలను దగ్గరుండి చూసిన తండ్రి ఆనందానికి అవధుల్లేవు.

ఇక ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని చిన్ని విశాఖ యంగ్ క్రికెటర్ నితీష్ ప్రతిభకు ప్రోత్సాహకంగా, 25 లక్షల రూపాయల నజరానా ప్రకటించగా.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువకెరటం నితీష్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. నితీష్ ప్రతిభ యువ క్రీడాకారులకు స్ఫూర్తి అన్నారు. సచిన్ సైతం నితీష్ ప్రతిభ తననెంతో ఆకట్టుకుం దన్నాడు. ఇక నితీష్ మైదానం నలుచెరుగులా పరుగుల ప్రవాహం కురిపించి, సెంచరీ పూర్తి చేసిన వెంటనే.. కెప్టెన్ సహా జట్టు సహచరులంతా లేచి నిలబడి చప్పట్లు కొట్టి నితీష్‌ను అభినందించారు.

మెల్‌బోర్న్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో విశాఖ యు కెరటం నితీశ్ కుమార్ రెడ్డి శతకం సాధించాడు. భారత జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో 176 బంతులు ఎదుర్కొని 105 పరుగులు సాధించాడు. ఇందులో 10 ఫోర్లు, 1 సిక్సర్ ఉన్నాయి. స్కాట్ బోలాండ్ ఓవర్‌లో బౌండరీ కొట్టి తనదైన శైలిలో శతకం పూర్తి చేసుకున్నాడు.అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో నితీశ్ కుమార్ రెడ్డికి ఇదే తొలి సెంచరీ.

టీమిండియా ఆటగాళ్లు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, ఇతర ప్లేయర్లు అందరూ నిలబడి చప్పట్లు కొట్టారు. నితీశ్ కుమార్ రెడ్డిను అభినందిస్తూ, స్టేడియంలోని ప్రేక్షకులు కూడా చప్పట్లు కొట్టారు. ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ నమోదు చేసిన అతిపిన్న భారత క్రికెటర్లలో ఒకడిగా నితీశ్ కుమార్ రెడ్డి నిలిచాడు. 21 సంవత్సరాల 216 రోజుల వయసులో నితీశ్ శతకం నమోదయింది. అతడి కంటే ముందు సచిన్ టెండూల్కర్ (18 ఏళ్ల 256 రోజులు), రిషబ్ పంత్ (21 సంవత్సరాల 92 రోజులు) ఉన్నారు.

### మా కుటుంబానికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు: తండ్రి భావోద్వేగం

నితీశ్ కుమార్ రెడ్డి సెంచరీపై తండ్రి ముత్యాల రెడ్డి భావోద్వే గానికి గురయ్యారు. మైదానంలోనే ఉన్న ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆడమ్ గిల్‌క్రిస్ట్‌తో మాట్లాడుతూ ఆనంద బాష్పాలు కార్చారు.

"మా కుటుంబానికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. మా జీవితంలో ఈ రోజుని ఎప్పటికీ మర్చిపోలేము. నా కొడుకు 14-15 సంవత్సరాల వయసు నుంచే చక్కగా ఆడుతున్నాడు. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. నాకు ఇది చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని అన్నారు. కాగా, నితీశ్ కుమార్ 99 పరుగుల వద్దకు చేరుకున్నప్పుడు భారత జట్టు 9 వికెట్లు కోల్పోయినప్పుడు ఎలా అనిపించిందని ప్రశ్నిం చగా, చాలా టెన్షన్ పడ్డానని తండ్రి ముత్యాలరెడ్డి చెప్పారు.

# 5 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు

(మొదటిపేజీ తరువాయి..)

నిరంతరం కృషి చేశా.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి భూసేకరణపై అనేక సార్లు కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాం. ఓఆర్ఆర్ గేమ్ ఛేంజర్ అయితే, ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్ కాబోతున్నది. తెలంగాణ అభివృద్ధిలో ఆర్ఆర్ఆర్ కీలక భూమిక పోషించబోతున్నది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలిసి చేసిన కృషి ఫలించింది. తెలంగాణలో గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగ్ రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయి. అప్పుడే యుటిలిటీ ఛార్జీలు చెల్లిస్తామని లేఖ ఇచ్చుంటే ఈపాటికి రీజినల్ రింగ్ రోడ్డు పట్టాలెక్కేది. మా ప్రభుత్వం వచ్చాకా నేను స్వయంగా ముఖ్యమంత్రిని రిక్వెస్ట్ చేసి యుటిలిటీ ఛార్జీల చెల్లిస్తామని లేఖ రాశాం. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని వివరిస్తే.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు పెద్ద మనసు చేసుకొని యుటిలిటీ ఛార్జీలు కూడా కేంద్రమే చెల్లిస్తుందని హామి ఇచ్చారు.

### టెండర్ వివరాలు

**1వ ప్యాకేజీ:** గిర్మాపూర్ గ్రామం నుంచి రెడ్డిపల్లి గ్రామం వరకు 34.518 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1529.19 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**2వ ప్యాకేజీ:** రెడ్డిపల్లి గ్రామం నుంచి ఇస్లాంపూర్ గ్రామం వరకు వరకు 26 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1114.80 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**3వ ప్యాకేజీ:** ఇస్లాంపూర్ గ్రామం నుంచి ప్రజ్ఞాపూర్ వరకు వరకు 23 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1184.81 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**4వ ప్యాకేజీ:** ప్రజ్ఞపూర్ నుంచి రాయగిరి గ్రామం వరకు వరకు 43 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని %-% 1728.22 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**5వ ప్యాకేజీ:** రాయగిరి గ్రామం నుంచి తంగడ్ పల్లి గ్రామం వరకు వరకు 35 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1547.04 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

# రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం

(మొదటిపేజీ తరువాయి..)


సహాయసహకారాలు అందించారని కీర్తించారు. అలాగే శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభ సంప్ర దింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని, ఢిల్లీలో పరిపాలన - శాసనసభ వ్యవస్థపై సిఫార్సులు చేసిన కేంద్ర పాలిత ప్రాంతాల కమిటీకి నేతృత్వం వహించారని ముఖ్యమంత్రి చెప్పారు.

### రాజ్యాంగంలో కీలక సూచనలు :

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలను రాజ్యాంగ సభ ఆమోదించిందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ మోటూరి సత్యనారాయణ జాతీయ భాష గురించి విలువైన సలహాలిచ్చారని, మరో ప్రముఖుడు శ్రీ గోగినేని రంగనాయకులు(ఎన్జీ రంగా) రాజ్యాంగంలో అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికారాలు, రెండు సభలు, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై పలు సూచనలు చేశారని ముఖ్యమంత్రి వివరించారు.

### ప్రజాస్వామ్యం ప్రతిబింబించేలా కృషి :

భూ సేకరణకు నష్ట పరిహారం చెల్లించేలా నిబంధన తీసుకురావడంతో పాటు పాఠశాలలు, దేవాలయాల్లో ఎక్కడా వివక్ష ఉండకూడదని మతం, జాతి, కులం, లింగం ఆధారంగా నిరాదరణ చూపించకుండా నిబంధన రూపొం దించాలని శ్రీ వీసీ కేసవరావు రాజ్యాంగసభలో ప్రతిపాదిం చారని ముఖ్యమంత్రి చంద్రబుబు తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ, అడ్వైజరీ కమిటీ, ప్రాథమిక హక్కులపై సబ్-కమిటీతో సహా తొమ్మిది కమిటీలలో శ్రీ అల్లాడి కృష్ణస్వామి



భాగస్వామిగా ఉన్నారనిబీ పౌరసత్వం, ప్రాథమిక హక్కులు, ఎమర్జెన్సీ నిబంధనలపై రాజ్యాంగ సభలో జరిగిన చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. రాజ్యాంగంలో మహాత్మా గాంధీ ఆలోచనలు ప్రతిబింబించేలా శ్రీ మొసలి కంటి తిరుమలరావు కృషి చేస్తే.. ఆస్తి హక్కు, జమీందారీ వ్యవస్థ రద్దు గురించిన చర్చలో శ్రీ కళా వెంకటరావు ప్రము ఖంగా పాల్గొన్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

### ప్రముఖుల స్మరణ సంతోషంగా ఉంది

నీలం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బారావు, రాజా శ్వేతా చల పతి రామకృష్ణరంగారావు రాజ్యాంగ రూపకల్పనలో అందిం చిన సహకారాన్ని మరువలేమని ముఖ్యమంత్రి అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి బాధ్యత వహించిన నాయకులను-దార్శనికులను స్మరించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్యాంగ రచనలో అద్వి తీయమైన సేవలందించిన తెలుగు ప్రముఖులు కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, అల్లాడి కృష్ణస్వామి, కల్లూరు సుబ్బారావు, కళా వెంకట రావు, ఆచార్య ఎన్ జీ రంగా, మొసలికంటి తిరుమల రావు, రాజా శ్వేతా చలపతి రామకృష్ణ రంగారావు, మోటూరి సత్యనారాయణ, దుర్గాబాయి దేశ్ ముఖ్, నీలం సంజీవ రెడ్డి, వి సి కేశవ రావు ల చిత్ర పటాలతో పాటు, ఆనాడు సభలో వారు చేసిన ప్రసంగాంశాలను లభ్యమైన మేరకు ఈ కేలెండర్లో పొందుపరచారు.

### ఇక సామాజిక మాధ్యమాల్లో శాసన వ్యవస్థ సమాచారం

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ కోసం తొలిసారి ప్రవేశపెట్టిన సామాజిక మాధ్యమ ఖాతాలను కూడా ప్రారంభించారు. 'ఎక్స్', యూట్యూబ్‌లో @LegisAndhra ద్వారానూబీ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో @legisandhra ద్వారా ఇకపై ఎప్పటికప్పుడు శాసన వ్యవస్థకు సంబంధించిన సమాచారం తక్షణం అందుబాటులోకి వస్తుంది.

సభా కార్యకలాపాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చంద్రబాబు అన్నారు. సామాజిక మాధ్యమాలు కేవలం సమాచారం కోసమే కాకుండా చట్ట సభల్లో అర్థవంతమైన చర్చలకు వేదిక కావాలని, సమాజంలో అవగాహన పెంచడానికి తోడ్పడాలని చంద్రబాబు నాయుడు చెప్పారు. సవాళ్లను స్వీకరించి, శాసన వ్యవస్థ చేపట్టిన వినూత్న ప్రయత్నాలకు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తున్న స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ కె రఘు రామకృష్ణ రాజులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె రఘు రామకృష్ణ రాజు, రాష్ట్ర శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర పాల్గొన్నారు.

# కోటలో కోవర్టులు?

(మొదటిపేజీ తరువాయి..)

వెళ్లిపోయారు. అక్కడ ఆ సమయంలో టీడీపీ ఎమ్మెల్యేలు, అధికారులున్నారు సాక్ష్యం. నాదెండ్ల మనోహర్ గారు కూడా పక్కనే నిల్చుని ఉన్నారు. నాకు చంద్రబాబుగారికి రాజకీయ వైరం ఉన్నప్పటికీ, ఆయన హుందాతనం ప్రదర్శించినప్పుడు, దాని గురించి చెప్పడంలో తప్పేముంది" అని పేర్ని నాని, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. దానికి సంబంధించిన వీడియో కూడా సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

పేర్ని వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్న నేపథ్యంలో.. సీఎంఓలో వైసీపీ కోవర్టులు ఉన్నారన్న ఆందోళనకర చర్చకు టీడీపీ, కూటమి వ ర్గాల్లో తెరలేచింది. చంద్రబాబునాయుడు-ఆ మంత్రి మధ్య జరిగిన సంభాషణ సమయంలో ఎవరెవరు ఉన్నారన్న విషయాన్ని, పేర్ని నాని పూసగుచ్చినట్లు వివరించారంటే.. సీఎంఓలో వైసీపీ కోవర్టులు లేకపోతే, కోటలోని రహస్యాలు బయటకు ఎలా పొక్కుతాయన్న చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. దీన్ని బట్టి సీఎంఓలో సమర్థులు, నమ్మకస్తులు, విధేయులను నియమించుకోవడంలో తాము విఫలమ య్యామన్న వాస్తవం, పేర్ని నాని వ్యాఖ్యలతో స్పష్టమయిం దని మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యుల స్థాయి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇక పేర్ని తన వ్యాఖ్యల ద్వారా.. తన భార్యను అరెస్టు చేయవద్దని చంద్రబాబునాయుడు చెబుతుంటే, ఒక మంత్రి మాత్రం అరెస్టు కోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంపైనా చర్చ జరుగుతోంది. ఇది ఒకరకంగా పార్టీ వర్గాలు, సోషల్‌మీడియా సైనికుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం గానే కనిపిస్తోందంటున్నారు. పేర్ని ఒకవైపు బాబును పొగుడుతూనే, తప్పు చేసిన తన భార్యను వదిలేయమంటు న్నారన్న సంకేతం పంపించారని విశ్లేషిస్తున్నారు.

అందుకు తగ్గట్లుగానే సోషల్‌మీడియా సైనికులు మద్యాహ్నం నుంచీ .. పేర్ని నాని వీడియో, వ్యాఖ్యల పక్కన 'ఇది మంచి ప్రభుత్వం కదా' అని కామెంట్లతో వ్యంగ్యాస్త్రాలు సంధించడం ప్రారంభించడం బట్టి.. పేర్ని వ్యాఖ్యల ప్రభావం, పార్టీశ్రేణులపై ఏ స్థాయిలో చూపుతుందో స్పష్టమవుతుంది.

పేర్ని నాని వ్యాఖ్యలతో, సీఎంఓను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్న వాస్తవం స్పష్టమవుతోందని సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. నిజానికి ఇప్పుడు సీఎంఓలో ఉన్న అధికారుల్లో ఎవరూ జగన్ ప్రభుత్వ బాధితులు లేరని, చిన్న చిన్న ఇగో సమస్యలు తప్ప, ఉన్న అధికారులంతా ఐదేళ్లూ కీలక పోస్టుల్లో పనిచేసి పదవులను అనుభవించిన వారేనని పార్టీ సీనియర్లు గుర్తు చేస్తున్నారు. సీఎస్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి, సీఎంఓలో కార్యదర్శులు, సీఎం పీఎస్, పీఏ, ఓఎస్డీలు ముఖ్యమంత్రి కోసం అంకితభావంతో, అదొక ఉద్యో గంగా కాకుండా, ఆయన కోసమే పనిచేయాల్సి ఉంటుందని మాజీ ఐఏఎస్ ఒకరు విశ్లేషించారు. కానీ ఇప్పుడున్న సీఎంఓలో అలాంటి వారెవరూ కనిపించడం లేదంటున్నారు.

పేర్ని నాని వ్యాఖ్యల నేపథ్యంలో ఇప్పటికయినా సీఎంఓను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. " పూర్వం రాజులు తమ అంత:పురం రహస్యాలు లీకయితే ఆ సిబ్బందిని మార్చేవారు. ఇప్పుడు కూడా మేం అదే చేయాలి. లేకపోతే ఇక రహస్యాలంటూ ఏమీ ఉండవు. ఇప్పుడున్న అధికారుల చిత్తశుద్ధి ఏమిటో పేర్ని మాటలతో తేలిపోయింది కాబట్టి, జగన్ హయాంలో బాధితులైన అధికారులను నియమించుకుంటే లీజేజీలు ఉండవు. మా లాంటి జగన్ బాధితులకు సరైన న్యాయం జరుగుతుంది. ఎందుకంటే ఒక బాధితుడి బాధ మరొక బాధితుడికే అర్థమవుతుంది" అని ఓ మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

"ఈ విషయంలో సీఎం చంద్రబాబునాయుడు సమైక్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి మాదిరిగా వ్యవహరించాలి. అప్పుడు మేం అధికారికంగా చేసిన లెకులే తప్ప, ఇలాంటి కోవర్టులు ఉండేవారు కాదని" సీనియర్ నేతలు నేతలు గుర్తు చేస్తున్నారు.

# కొత్త బాస్ ఎవరు?

(మొదటిపేజీ తరువాయి..)

సీఎస్ నీరబ్‌కుమార్ వారసుడెవరో ఒకటి రెండురోజుల్లో తేలనుంది. ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కసరత్తు చేస్తున్నారు. ఆ ప్రకారంగా కమ్మ సామాజకవర్గానికి చెందిన సాయిప్రసాద్, యాదవ సామాజికవర్గానికి చెందిన విజయానంద్‌లలో ఒకరిని సీఎస్ పదవి వరించవచ్చంటు న్నారు. అయితే కేంద్ర సర్వీసులో ఉన్న సుమిత్రా దావ్రా కూడా ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.

ఇక సిసోడియా కూడా సీఎస్ ఆశిస్తున్నారు. అయితే ఆయన జగన్ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై విచారణాధికారిగా నియమించినప్పుడు, ఏబీకి వ్యతిరేకంగా వ్యవహరించారన్న ప్రచారం ఉంది. కాబట్టి ఆయనకు అవకాశాలు తక్కువేనంటున్నారు. కొద్దిరోజులు కృష్ణబాబు పేరు ప్రచారంలోకి వచ్చినా, ఆయన వైఎస్ జమానాలో ఆయనతో అత్యంత సన్నిహితంగా ఉండేవారన్న వ్యాఖ్యలు వినిపించిన తర్వాత, ఎందుకనో ఆ చర్చకు తెరపడింది.

ప్రస్తుతం విజయానంద్-సాయిప్రసాద్‌లో ఒకరిని ఎంపిక చేయవచ్చంటున్నారు. అయితే వీరి కోసం బడా కంపెనీలు రంగంలోకి దిగాయన్న ప్రచారం సోషల్ మీడియాలో మొదలయింది. విజయానంద్‌కే సీఎస్ పదవి ఖరారయిందని, టీవీ చానెల్స్‌లో స్క్రోలింగ్స్ వచ్చిన తర్వాత.. అదంతా 'షిర్డిసాయి మహిమ' అంటూ టీడీపీ సోషల్‌మీడియా సైనికులు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

కొద్దిరోజుల క్రితం వరకూ సాయిప్రసాద్ పేరు విపరీతంగా ప్రచారం జరిగింది. అయితే కమ్మ సామాజిక వర్గానికి చెందిన సాయిప్రసాద్‌ను, సీఎస్‌గా నియమించే ధైర్యం చంద్రబాబునాయుడు చేయరన్న చర్చ ఆ సామాజిక వర్గంతో పాటు, ఐఏఎస్ వర్గాల్లోనూ జరిగింది. అందువల్ల ముందు విజయానంద్‌ను సీఎస్‌గా నియమించి.. ఆయన రిటైరయిన తర్వాత, సాయిప్రసాద్‌కు అవకాశం ఇవ్వవచ్చన్న చర్చ జరిగింది. అయితే జగన్ హయాంలో జవహర్‌రెడ్డికి సీఎస్‌గా అవకాశం ఇచ్చినప్పుడు, ఇప్పుడు సాయిప్రసాద్‌కు ఇస్తే తప్పేమిటన్న వాదన కమ్మ సామాజికవర్గంలో వినిపిస్తోంది.

కాగా యాదవ వర్గానికి చెందిన విజయానంద్‌కు సీఎస్ పదవి ఇవ్వడం ద్వారా.. బీసీలను, ప్రధానంగా యాదవులను మెప్పించాలన్న నిర్ణయం లేకపోలేదన్న చర్చ జరుగుతోంది. అయితే ఒక కులానికి చెందిన అధికారిని సీఎస్‌గానో, డీజీపీగానో నియమిస్తే ఆ కులానికి చెందిన వారంతా.. అధికార పార్టీ వైపు మొగ్గుచూపుతారన్న అంచనా-భావన సరైందికాదంటున్నారు.

తెలంగాణలో ఎన్నికల ముందు ఏపీ కాపు కులానికి చెందిన శాంతికుమారిని సీఎస్‌గా నియమించారు. దానితో తెలంగాణలోని మున్నూరు కాపులు, ఆంధ్రా సెటిలర్లు, ఆంధ్రా కాపులు తమ పార్టీకి ఓటేస్తారన్న అంచనా కేసీఆర్ నిర్ణయంలో లేకపోలేదు. ఆ తర్వాత తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు, నాయకులు ఆమెతో భేటీ అయి శుభా కాంక్షలు చెప్పారు. అయితే గత ఎన్నికల్లో మున్నూరుకాపులు కాంగ్రెస్, బీజేపీకి జై కొట్టిన అంశాన్ని అధికారులు, పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నారు. పైగా అటు కమ్మ వర్గానికి చెందిన సాయిప్రసాదయినా, యాదవ వర్గానికి చెందిన విజయా నందయనా వారి కులాలకు చేసిందేమీలేదంటున్నారు.

పైగా వారిద్దరూ గత జగన్ ప్రభుత్వంలో కీలక పోస్టులు దక్కించుకున్నారే తప్ప.. ఏ కోణంలోనూ జగన్ బాధితులు కారని గుర్తు చేస్తున్నారు.

పైగా అదానీ, షిర్డిసాయి ఎలక్ట్రి కల్, పిపిఏ వ్యవహారాల్లో వీరే కీలకపాత్ర పోషించారం టున్నారు. ట్రాన్స్‌కో జెన్‌కో బాసుల నియామకంలో చక్రం తిప్పిన నాటి సీఎంఓ కార్యదర్శి ధనంజయరెడ్డి ఆదేశాలు పాటించారన్న విమర్శలు కూడా అప్పట్లో వినిపించాయి.

ప్రధానంగా టిడిపి విపక్షంలో ఉన్న సమయంలో.. జగన్ బినామీ కంపెనీగా టీడీపీ ఆరోపించిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు అప్పనంగా భూములు, కాంట్రాక్టులు ఇప్పించడంలో, ఒక అధికారి పోషించిన పాత్ర విమర్శలపాలయింది. అవసరం లేకపోయినా షిర్డిసాయికి వేల సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్ల ఆర్డర్ ఇప్పించారన్న ఆరోపణలు లేకపోలేదు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో ఆరితేరిన సదరు అధికారి.. ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ, వారిని తన నైపుణ్యంతో 'సంతృప్తి' పరచడంలో ఆరితేరిన ఘనాపాఠీగా, అధికారవర్గాల్లో ప్రచారం లేకపోలేదు. అందుకే గత మూడు ప్రభుత్వాలు ఐఏఎస్‌లను రెండు-మూడేళ్లకు బదిలీ చేసినప్పటికీ, ఆయన దశాబ్దాల నుంచి విద్యుత్ శాఖలోనే తిష్ఠవేశారంటున్నారు. తాజాగా షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌పై వచ్చిన ఆరోపణలపై చర్యల జోలికి పోకుండా.. సదరు అధికారి చక్రం తిప్పి, తన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'ను ప్రదర్శించారని.. అందుకే ఆ కంపెనీపై కూటమి ప్రభుత్వంలోనూ, ఈగ కూడా వాలడం లేదని ఐఏఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

'ఆయనపై ఏ ప్రభుత్వం చర్య తీసుకోదు. ఏం చేసినా పట్టించుకోదు.

ఎందుకంటే ఆయన అందరినీ 'బాగా చూసు కుంటాడు' కాబట్టి. పాలకుల అవసరాలు కనిపెట్టి, వారిని సంతృప్తిపరచడంలో ఆయన స్థాయిలో ఎవరూ పనిచేయరు. అంత సామర్థ్యం ఇప్పటి ఐఏఎస్‌లకు లేదు. అందుకే ఆయన సుదీర్ఘకాలం నుంచి అదే శాఖలో కొనసాగుతున్నారు. మాతో సహా అనేకమంది ఐఏఎస్ అధికారులు రెండు, మూడేళ్లకు బదిలీ అయ్యారు.

కానీ ఆయన మాత్రం అక్కడి నుంచి కదలకుండా ఉన్నారంటే, ఆయన 'ప్రతిభ' ఏమిటన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేకించి బడా ఎలక్ట్రిక్ కంపెనీలతో 'ఒప్పందాల'లో ఆయనకున్న టాలెంట్ మరెవరికీ లేదు. అందువల్ల ఆయన వెలిగిపోయినా ఆశ్చర్యం లేదు" అని ఓ మాజీ ప్రధాన కార్యదర్శి వ్యాఖ్యానించారు.

కాగా అటు టీడీపీ వర్గాల్లోనూ జగన్ జమానాలో ఆయన అనుయాయులకు అనుచిత లబ్ధి కలిగేలా వ్యవహరించిన ఒక అధికారికి సీఎస్ ఇవ్వడమంటే, పార్టీలో తప్పుడు సంకేతాలు పంపించడమే అంటున్నారు. ఇదిలాఉండగా.. షిర్డిసాయి ఎలక్ట్రిక్ కంపెనీకి జగన్ ప్రభుత్వం అనుచిత లబ్ధి చేకూర్చిన వైనంపై.. మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వేసిన కేసు, ఇంకా కోర్టులో ఉందని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 29, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 29, డిసెంబర్ 2024



# మౌన మునికి కన్నీటి వీడ్కోలు

- నిగమ్ బోధ్ ఘాట్‌లో ముగిసిన అంత్యక్రియలు
- పాడె మోసిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థిక వేత్త, ఉన్నత విద్యావంతుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో శనివారం



మధ్యాహ్నం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సైనిక లాంఛనాలతో మౌన మునికి అంతిమ వీడ్కోలు పలికారు. ఏఐసీసీ కార్యాలయం నుంచి సాగిన అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పాడె మోశారు. అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక



మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గాంధీ.. కర్ణాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల సీఎంలు సిద్ధరామయ్య, రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు తదితరులు హాజరై తుది వీడ్కోలు పలికారు.

# రేవంత్.. ఎన్నికల హామీ నిలబెట్టుకోండి

- రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు కందులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్:** ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని వారికి చేయూతనివ్వాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

శ్రీయుత గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మరియు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కందులకు 400 బోనస్ గురించి.

కంది రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే కందుల కొనుగోలు కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 400 రూపాయలు బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

తెలంగాణ రాష్ట్రంలోని సుమారు ఆరు లక్షల ఎకరాల్లో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా కందులకు మద్దతు ధరకు అదనంగా 400 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నమ్మించారు.

ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బహిరంగ మార్కెట్ లో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోయింది.



కందులకు మద్దతు ధర 7,550 ఉంది కానీ బహిరంగ మార్కెట్లో 6500 నుండి 6800 మించి క్వింటాలుకు చెల్లింపు జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి క్వింటాలు పైన మద్దతు ధరతో పోలిస్తే 800 రూపాయలు రైతులు నష్టపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉన్నట్టు కనిపిస్తున్నది.

కాబట్టి వెంటనే ప్రభుత్వం కంది రైతుల పట్ల నిర్లక్ష్యం వీడి వారి గోస తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ కూడా వెంటనే చెల్లించాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# కొడాలి నాని రాజకీయ సన్యాసం?

(రమణ)

రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. ఎప్పుడు ఏం జరిగినా.. నాయకులు తమ మంచికేనని అనుకుంటారు. అయితే.. ఒక్కొక్కసారి జరిగే పరిణామాలు సంచలనాలకు వేదికగా మారుతుంటాయి. ఇప్పుడు అలాంటి పరిణామమే వైసీపీలోనూ జరగనుంది. కీలక నాయకుడు, ఫైర్ బ్రాండ్ కొడాలి నాని.. రాజకీయంగా సన్యాసం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిసింది. దీనిపై త్వరలోనే ఆయన ప్రకటన చేయనున్నట్టు గుడివాడలో చర్చ సాగుతోంది.

రాజకీయంగా కొడాలి నాని దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు కొడాలికి అత్యంత సన్నిహితంగా ఉన్న అనుచరులు చెబుతున్నారు. ప్రస్తుతం కొడాలి నాని అనారోగ్యంతో ఉన్నారని, ఆయన హైదరాబా ద్‌లో చికిత్స పొందుతున్నారన్నది గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న చర్చ. అయితే.. ఈ రోజు కాకపోతే.. రేపైనా ఆయన నియోజకవర్గంలో యాక్టివ్ అవుతారని అందరూ భావిం చారు. కానీ, ప్రస్తుతం ఉన్న పరిస్తితులు.. రాజకీయంగా ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకున్నారు.

ఈ క్రమంలోనే కొడాలి నాని సంచలన నిర్ణయం తీసుకున్నారన్నది ఆయన వర్గం చెబుతున్న మాట. వాస్తవానికి ఈ ఏడాది జరిగిన ఎన్నికలే తనకు చివరి ఎన్నికలని.. వచ్చే ఎన్నికల నాటికి తాను పోటీ చేసేది కూడా లేదని నాని చెప్పుకొచ్చారు. అయితే.. దీనిని రాజకీయంగా ఆయన సెంటిమెంటుకోసం వాడుకున్నారని అనుకున్నా.. తాజా ఎన్నికల్లో ఆయన ఓడిపోయిన తర్వాత ఎక్కడా కనిపించడం లేదు. పైగా కూటమి సర్కారు కేసులు



పెడుతుందన్న బెరుకు ఉందని కొందరు అంటున్నారు.

కానీ, అనారోగ్య సమస్యలు ఇతరత్రా సమస్యల కారణంగానే నాని రాజకీయాల నుంచితప్పుకొని.. వ్యాపారాలకే పరిమితం అవుతారని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి ఆయన దాదాపు రాజకీయాల్లో ఉండే పరిస్థితి కూడా లేదని అనుచరుల నుంచి వినిపిస్తున్న మాట. మరి ఈయన గ్యాప్ ను ఎవరు ఫిలప్ చేస్తారనేది చూడాలి.

ప్రస్తుతం ఉన్న అంచనాల మేరకు.. కొడాలి తమ్ముడు కొడుకు నియోజకవర్గంలో రంగంలోకి దిగే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. కొడాలి కనుక రాజకీయాల నుంచి నిజంగానే తప్పుకొంటే గుడివాడలోనేకాదు.. రాష్ట్ర వ్యాప్తంగా కూడా సంచలనమే.

# ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేర్పులు చేయాలి

- కేంద్రం- రాష్ట్రం.. అనేక పార్టీలు ఒప్పుకుని సవరణలు చేస్తేనే జమిలి ఎన్నికలు
- రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గిస్తాము
- జగన్‌కు మాట్లాడే అర్హత లేదు
- రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమండ్రి:** వై.యస్.ఆర్ పార్టీ తీరు మొగుడిని కొట్టి మొగసానికి ఎక్కిన చందాన ఉంది. అధికారంలో ఉన్నప్పుడు బంధు జనం కోసం దోచుకోవడం కోసం అన్ని చార్జీలు పెంచేశారు. జగన్ ట్రూ ఆప్ విద్యుత్ చార్జీలు వసూలు చేశారు. ఇప్పుడు పెంచిన ధరలు ఎవరి హయంలోనివో జగన్ చెప్పాలి.

కేంద్రం రాష్ట్రం అనేక పార్టీలు ఒప్పుకుని అనేక సవరణలు చేస్తేనే జమిలి ఎన్నికలు అమలులోకి వస్తాయి. ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేర్పులు చేయాలి. ఏ సొసైటీ కి రూరల్ లో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదు. గతంలో జరిగిన తప్పులకు విచారణ జరుగుతుంది. బియ్యం దొంగతనం చేశారు. సామాన్యులకు అందాల్సిన బియ్యం దోచేశారు. చర్యలు తీసుకుంటుంటే కక్ష సాధింపు అంటున్నారు. నేరం చేసిన వారు తప్పించుకోలేరు. ఇసుకలో అయినా మట్టిలో అయినా గ్రావెల్ అయినా, ఉత్పత్తి పెరిగితే ధరలు కచ్చితంగా అందుబాటులోకి వస్తాయి. అధిక ధరకు విద్యుత్ కొనుగోలు వల్ల వినియోగదారులపై పెను భారం మోపారు.కరెంట్ కోతలు విధించారు, కొత్త కనెక్షన్ లు ఇవ్వలేదు, ట్రాన్స్ఫర్మర్ సైతం అధిక ధరకు కొనుగోలు చేశారు.జగన్ 10 లక్షల అప్పు చేసి ఏమి అభివృద్ధి చేశారో జగన్ ప్రజలకు తెలపాలి. జగన్ నీటి పారుదల రంగాన్ని నీళ్ల పాలు చేశారు. జగన్‌కు మాట్లాడే అర్హత లేదు.




జగన్ తప్పులు అన్ని లెక్కించబడుతున్నాయి. విద్యుత్ అధిక రేట్లు మోపడానికి కారణం జగన్. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గిస్తాము. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టి నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందిస్తాము. అనేక రంగాలకు పరిశ్రమలకు రాయితీలు ఇవ్వాల్సి వస్తుంది. అన్ని రంగాలకు జగన్ రాయితీలు నిలిపివేశారు.


ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛను అమలు చేసాం. కానిస్టేబుల్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది. ఒక్క పథకం సరిగ్గా అమలు చేయని జగన్ మమ్మల్ని ప్రశ్నిస్తున్నాడు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ ప్రజల్ని, ఎమ్మెల్యేలను ఎప్పుడైనా కలిశారా పవన విద్యుత్ అమలు చేశారా? సర్ ప్లస్ విద్యుత్ నుండి లోటులోకి జగన్ తీసుకుని వెళ్ళిపోయాడు.

# చట్టంలో డిజిటల్ అరెస్ట్ లేదు

- ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్
- రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్
- విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రం
- డీజీపీ ద్వారకా తిరుమలరావు

**విజయవాడ:** చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు. అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని, ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని డీజీపీ వెల్లడించారు.



దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని, నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు, 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని చెప్పారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని, భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

# పవన్ పర్యటనలో నకిలీ ఐపిఎస్ హల్‌చల్

- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పర్యటనలో సెక్యూరిటీ లోపం

**మన్యం జిల్లా:** మన్యం జిల్లా పార్వతిపురంలో,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో సెక్యూ రిటీ లోపం కనిపించింది. దీంతో ఐపీఎస్ యూనిఫారంతో వచ్చిన సూర్య ప్రకాష్ అనే వ్యక్తిని విజయనగరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



అయితే, అతడ్ని విజయనగరం జిల్లా ముడిదాం ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించారు. కాగా, గత ఏడాదే ఐపీఎస్‌కు సెలక్ట్ అయ్యానని స్థానికులకు చెప్పిన సూర్యప్రకాస్.. ట్రైనింగ్ లో ఉండి పవన్ కళ్యాణ్ పర్యటన కోసం వచ్చానని ఆ వ్యక్తి చెబుతున్నాడు.కాగా, తన సొంత కారు ఇంటి దగ్గరే విడిచి పెట్టి వేరే కార్లో విజయనగరం నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు ప్రయత్నించిన సూర్యప్రకాష్‌ను.. విజయనగరం సరిహద్దులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అయితే, సూర్య ప్రకాష్ ఎస్కేప్ అయ్యేందుకు స్థానిక ఏఆర్ కానిస్టేబుల్ సహకరించాడు. తన వాహనాన్ని కూడా ఆ కానిస్టేబుల్ ఇంటి దగ్గరే విడిచి పెట్టిన సూర్య ప్రకాష్.. అతడు ఇంతకు ఐపీఎస్ అధికారా? కాదా?అనే వివరాలను విజయ నగరం పోలీసులు సేకరిస్తున్నారు. ఇక, సూర్య ప్రకాష్ గతంలో పార్వతీపురం డివిజన్ తూనికలు కొలతలు విభాగంలో లైసెన్స్ రిపేరర్‌గా పని చేసినట్టు గుర్తించారు.



# ఏపీలో సంక్రాంతికి 2,400 ప్రత్యేక బస్సులు

- హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 2,400 ప్రత్యేక బస్సులు
- రెగ్యులర్ ఛార్జీలే

**హైదరాబాద్:** ఏపీలో సంక్రాంతి పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే వారి కోసం 2,400 ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు ఏపీఎస్‌ఆర్టీసీ తెలిపింది. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలు లేవనీ, రెగ్యులర్ ఛార్జీలే ఉంటాయని స్పష్టం చేసింది. స్పెషల్ బస్సుల్ని ఎంజీబీఎస్కు ఎదురుగా ఉన్న పాత సీబీఎస్ గౌలిగూడ నుంచి నడిపించనున్నట్లు వివరించింది.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 29, డిసెంబర్ 2024

# 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం

- 27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం
- ఓఆర్ ఆర్ వరకు హైడ్రా పరిధి
- 2025లో జియో ఫెన్సింగ్ సర్వే
- త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్
- మీడియాతో హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్: హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. ఓఆర్ ఆర్ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ ఎంసీ చట్టం కింద ప్రభుత్వం ప్రత్యేక అధికారులు ఇచ్చింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యక్రాంతం కాకుండా హైడ్రా రక్షించింది.

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్ టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్ టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్ టీఎల్ ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసు కుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసు కుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలు స్తుంది. శాస్త్రీయమైన పద్దతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగు తుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసు కుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అన ధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. 27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది.

శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కుడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే. 12 చెరువుల పునరుద్దరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్ లో ఉన్న డీఆర్ ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం.

త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రా లో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం. హైడ్రా కు త్వరలో ఒక ఎఫ్ ఎం ఛానల్ కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జులై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతిసోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజల ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం.

# డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు వైన్ షాపులు



హైదరాబాద్: డిసెంబర్ 31వ తేదీన మందుబాబులు.. మునుపటి మాదిరిగా ఉదయమే వైన్‌షాపుల వద్ద క్యూలు కట్టి మందు కొనుక్కోవలసిన పనిలేదు. ఎంచక్కా అర్థరాత్రి 12 గంటల దాకా వైన్‌షాపుల్లో, బిందాస్‌గా వెళ్లి మందుకొను క్కోవచ్చు. తెలంగాణ సర్కారు నూతన సంవత్సర కానుకగా మందుబాబులకు ఆ వెసులుబాటు కల్పించింది.

కొత్త సంవత్సరానికి స్వాగ తం పలికేందుకు అందరూ సిద్ధం అవుతున్నారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకు నేందుకు ఇప్పటికే ప్రణాళి కలను సిద్ధం చేసుకున్నారు. ప్రజలు ప్రతి ఏడాది ఆఖరి రోజున చేసే హంగామా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక మందుబాబుల గురించి చెప్పేది ఏముంది. మిగతా రోజుల సంగతి ఎలా ఉన్నా సరే.. ఆ రోజు మాత్రం గొం తులో మందు పడాల్సిందే.

కొత్త సంవత్సరం సందర్భం గా, తెలంగాణ ప్రభుత్వం మందుబాబులకు శుభవార్త అందించింది. డిసెంబర్ 31న తెలంగాణలో మద్యం షాపులను అర్థరాత్రి 12 గంటల వరకు తెరిచి ఉంచుకోవచ్చని చెప్పింది. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. పబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు అర్థరాత్రి ఒంటి గంట వరకు తెరచుకోవచ్చునని తెలిపింది. ఈ విషయం తెలిసి మందుబాబులు తెగ ఖుషి అవుతున్నారు.

న్యూ ఇయర్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈవెంట్లను రాత్రి 1 గంట వరకే పరిమితం చేసింది ప్రభుత్వం. అదే సమయంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. ఈవెంట్స్‌లో డ్రగ్స్ వినియోగించకుండా ఆంక్షలు విధించింది. ఎవరైనా డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు చేసినా, తమ దగ్గర ఉంచుకున్నా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్‌ఎంసీ,పరిధిలో జరిగే ఈవెంట్స్, పార్టీలపై పోలీసులు ఓ కంట కనిపెట్టాలని,ఆదేశించింది.

# అబద్ధాల బ్రహ్మనాయుడు కళ్లకు వాస్తవాలు కానరావు

- మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ, మహానాడు: అబద్ధాలు, అరాచకాలకు కేరాఫ్ అడ్రెస్‌గా ఉండే బొల్లా బ్రహ్మనాయుడికి వాస్తవాలు కనిపించకపోవడంలో వింతేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వినుకొండ సీనియర్ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు ఎద్దేవా చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచింది, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, రౌడీయిజం చేసిం దెవరో నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీల పెంపు పేరిట మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ప్రెస్‌మీట్‌కు కౌంటర్‌గా శనివారం వినుకొండలో మక్కెన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాళ్లు చెబుతున్నట్టు వినుకొండలో శాంతి భద్రతలు లేకుంటే బొల్లా వినుకొండ అడుగుపెట్టగలిగే వారా? నిరసన దీక్షలు చేసుకోగలిగేవారా అని ప్రశ్నించారు.



# దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా

- గాలివీడు ఎంపీడీవోను ఫోన్‌లో పరామర్శించిన హోంమంత్రి అనిత

అమరావతి, మహానాడు: వైఎస్ఆర్ సీపీ నేతల దాడిలో గాయపడిన అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుకు హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్ చేసి పరామర్శించారు. విధి నిర్వహణలోని అధికారిపై పిడిగుద్దులతో విరుచుకుపడిన ఘటనను కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. చింత చచ్చినా పులుపు చావలేదన్నట్టు ప్రభుత్వం మారినా కడప జిల్లాలో నేటికీ అధికారులు, సామాన్యులపై దాడులు జరుగుతుండడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అహంకారానికి, ఆధిపత్య ధోరణికి నిదర్శనమన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలోకి ప్రవేశించి, అధికారి గొంతు పైనే కాలేసి తొక్కి, నానా దుర్భాషలాడి పిడిగుద్దులతో విచక్షణ రహితంగా దారుణంగా ప్రవర్తించిన వారందరినీ వదలమని హోంమంత్రి పేర్కొన్నారు. ఎంపీడీవో జవహర్ బాబుకి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, భద్రత ఏర్పాట్లు చేస్తామని హోంమంత్రి ఫోన్ లో మాట్లాడి భరోసానిచ్చారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడికి హోంమంత్రి ఫోన్ చేసి ఎంపీడీవోపై దాడి ఘటనకు సంబంధించిన తాజా వివరాలను అడిగి తెలుసుకున్నారు.



ఇప్పటికే దాడికి పాల్పడిన వైసీపీ నాయకులను అదుపులోకి తీసుకున్నట్టు హోంమంత్రికి జిల్లా ఎస్పీ వివరించారు. మొత్తం 20 మంది వైసీపీ నాయకులు దాడిలో పాల్గొన్నట్టు ప్రాథమిక సమాచారం ఉందని, చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారిపై దాడి చేయడం సహేతుకమైన చర్యకాదని హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు పాల్పడిన వారిపై అవసర మైతే రౌడీ షీట్ తెరవడానికి వెనకాడబోమని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

# తప్పు చేస్తే ఇళ్లలో ఉన్న సరే బయటకు లాగి బొక్కలో వేస్తాం

- వైసీపీ నాయకుడు దొంగ నిరసనలు ఆపి సొంత పార్టీని చక్కదిద్దుకోవాలి
- సీమ యువతకు ఉపాధి మార్గాలు చూపించేలా పని చేస్తాం
- అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తగు విధంగా సహకరించాలి
- గాలివీడు మండల ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీ లించి, దాడిఘటన వివరాలు తెలుసుకున్న అనంతరం మీడి యాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

గాలివీడు: 'రైతులంతా సంతోషంగా ఉంటే ధర్నాలు అంటూ కథలు చెబుతూ, ప్రజలంతా సౌఖ్యంగా ఉంటే నిరసనలు అంటూ డ్రామాలు చేయడం ఆపి.. వైసీపీ పార్టీ నాయకుడు ప్రజలు, అధికారులపై దౌర్జన్యాలు, బెదిరింపులు చేస్తున్న ఆ పార్టీ నాయకులను నిలువరించడం మీద దృష్టి సారించాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. ఎన్నికల్లో ప్రజలు దారుణంగా ఓడించి 11 సీట్లకు పరిమితం చేసినా.. అహంకారం మాత్రం ఆ పార్టీ నాయకులకు పోలేదన్నారు. రాయలసీమ ప్రజల సహనంతో వైసీపీ నాయకులు ఆడుకుంటు

**గాలివీడు మండల ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి ఘటన నేపథ్యంలో విధుల్లో ఉన్న అధికారులు, ఉద్యోగులకు భరోసా, ధైర్యం ఇవ్వాలని ఎంపీడీవోల సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి విజ్ఞప్తి చేశారు. రాయచోటిలో పవన్‌ని ఆ సంఘం ప్రతినిధులు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. వారు ప్రస్తావించిన అంశాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్‌లతో ఉప ముఖ్యమంత్రి చర్చించారు.**





న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి దాడి చేసిన కార్యా లయ ఆవరణను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం సాయంత్రం పరిశీలించారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందు తున్న జవహర్ బాబుని పరామర్శించిన అనంతరం.. నేరుగా గాలివీడు మండలం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. ఘటన జరిగిన తీరును కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం జరిగిన సంఘటన తాలూకా వివరాలను, జవహర్ బాబు పై దాడి జరిగిన కార్యాలయ గదిని పరిశీలించారు. సిబ్బందిని పిలిచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని మీడి యాతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నేను ఉద్యోగుల్లోనూ, రాయలసీమ ప్రజల్లోనూ ఆత్మస్థైర్యం నింపడానికి ఈ పర్య టనకు వచ్చాను. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పడుతున్న కష్టాల నుంచి మెల్లగా బయటకు వస్తున్న తరుణంలో వైసీపీ నాయకులు మళ్లీ రౌడీయిజం, గూండాయిజం అంటూ పేట్రేగి పోతున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మర్చిపోయి నట్లున్నారు. ప్రజలపై, అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ ఇష్టానుసారం దాడులకు తెగబడుతున్నారు. మరోసారి ఇలాం టిది జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ప్రజలకు అధికారు లకు ఏ మాత్రం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఇబ్బంది పెట్టిన కఠినమైన చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది.

### అభివృద్ధికి సహకరించకపోతే చట్టపరంగా చర్యలు

అభివృద్ధిలో ముందుకు వెళ్తున్న తరుణంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు సరైన రీతిలో అధికార యంత్రాంగానికి స్పందించకపోతే తగిన రీతిలో చర్యలు ఉంటాయి. గాలివీడు ఎంపీపీగా ఉన్న వ్యక్తి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంబం ధించి ఆమోదాలు పంపడం లేదని అధికారుల ద్వారా తెలి సింది. దీనిపై చట్టపరంగా నిబంధనలు అనుసరించి చర్యలు



తీసుకోవాల్సి ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలను ఆమోదిం చక పోవడం వెనుక కారణాలపై నోటీసు ఇచ్చి 14 రోజులు వేచి ఉన్న తర్వాత సరైన స్పందన లేకపోతే చట్టపరంగా తగిన విధంగా ముందుకు వెళ్తాం.

వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గుర్తించాలి. ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే దానిని ప్రోత్సహించాలి. అలాకాకుండా ఇష్టానుసారం అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. అన్నమయ్య జిల్లాలో రూ.70 కోట్ల పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని, సంక్రాంతి నాటికి పూర్తవు తాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం కొత్త దశలో ఆంధ్రప్రదేశ్ తీసుకువెళ్తుంది.

### రాయలసీమ యువత ఇక చూస్తూ ఊరుకోదు

గతంలో మాదిరి మేం చేసిందే చట్టం... మేము ఇచ్చిందే తీర్పు అంటే- రాయలసీమ యువతరం ఇప్పుడు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. రాయలసీమ ఎవరి జాగీరూ కాదు. రాయలసీమ యువతకు ఉపాధి కావాలి. మారుతున్న కాలానికి తగినట్లుగా వారి జీవితాలు మారాలి. దీని కోసం యువత వేచి చూస్తున్న సమయంలో కావాలని గొడవలు సృష్టించి, వైష మ్యాలు సృష్టిస్తే యువతరం తగిన బుద్ధి చెబుతుంది. రాయలసీమ యువతఇప్పుడు మార్పు కోరుకుంటుంది. తరతరాలుగా వస్తున్న అహంకార ఆధిపత్య ధోరణిని ఏమాత్రం సహించే పరిస్థితి లేదు.

### అధికారంలో ఉన్నాను కాబట్టి జాగ్రత్తగా మాట్లాడుతున్నాను

వైసీపీ నాయకుల ఆధిపత్య ధోరణి, వారి అహంకారం తగ్గడం లేదు. వారి అహంకారానికి ఎవరు అడ్డు వచ్చినా దాడులకు తెగబడి ఆధిపత్యం ప్రదర్శిం చాలని చూస్తున్నారు. కులాలతో, మతాలతో సంబంధం లేకుండా.. ఎవరైనా సరే వారికి ఎదురు చెబితే దాడులు చేస్తూ ఆనందం పొందు తున్నారు. నేను రాయలసీమ గడ్డపై నిలబడి చెబుతున్నాను. ఇలాంటి పిచ్చిపిచ్చి వేషాలు మళ్లీ వేస్తే ఇక్కడే క్యాంపు కార్యాలయం పెట్టి మీ అందరూ లెక్కలు చూసి మరీ వెళ్తాను.

రాయలసీమ యువత నైపుణ్యాన్ని పెంచేలా, వారికి ఉపాధిదారులు చూపేలా కూటమి ప్రభుత్వం బలంగా పనిచేస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సరికొత్త ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకుల చేష్టలపై సంయమనం పాటిస్తోంది. మా సహనాన్ని చేతగానితనంగా భావించొద్దు. తప్పు చేసిన వారి ఇంటికి వచ్చి మరి లాక్కొచ్చి కటకటాలలోపెడతాం. అధికారంలో ఉన్నాను కాబట్టి చాలా పద్ధతిగా మాట్లాడు తున్నాను. అనవసరంగా సమస్యలు సృష్టించి అభివృద్ధికి విఘాతం కలిగించాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదు. జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్న యువతరం వైసీపీ చేస్తున్న అరాచకాలపై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇలాంటి నాయకులను రాజకీయాల నుంచి తరిమికొట్టే రోజులు మరింత దగ్గరగా ఉన్నాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. గాలివీడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వస్తున్న సమాచారం తెలుసుకున్న యువతరం, మహిళలు.. గాలివీడు రోడ్డుకు ఇరువైపులకి పెద్ద ఎత్తున చేరారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యువతరం పెద్దఎత్తున ఇతర గ్రామాల నుంచి కూడా తరలివచ్చి తమదైన రీతిలో కేరింతల స్వాగత మాల వేశాయి.



5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 29, డిసెంబర్ 2024

## నమస్కారం పెడితే... దుష్ప్రచారం చేస్తారా?

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మంగళగిరి, మహానాడు

అసెంబ్లీకి నవంబర్ 11వ తేదీన శాసన సభ్యులతోపాటు నేను కూడా వెళ్తుండగా ఎదురుపడ్డ బొత్స సత్యనారాయణను చూడగానే సంస్కారంతో నమస్కారం పెడితే... దుష్ప్రచారం చేశారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అక్కడ కూర్చొని ఉన్న ఇతర నాయకులు లేచి పలకరించారు. అది సంస్కారంతో పలకరించడం జరిగిందేగాని అక్కడ ఎలాంటి సన్సేషన్ చోటు చేసుకోలేదు. దీనిపై అసత్య ప్రచారం జరుగుతోంది. ఇందులో సత్యం కించిత్తు కూడా లేదు.

ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ ఆలోచనలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వైపు దూసుకెళ్తోంది. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. మూలపేట పోర్టు, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖపట్నంలో సాఫ్ట్ వేర్ కంపెనీలు వచ్చాయి. ఇరిగేషన్, వ్యవసాయం, రోడ్ అండ్ బిల్డింగ్స్ విషయాల్లో చిత్తశుద్ధితో పరిష్కార మార్గాలు వెతుకుతున్నాం. విజయనగరం జిల్లాల్లో కొత్త నాయకత్వం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకుంటోంది.



జగన్‌కు చెందిన కొన్ని పత్రికలు, మీడియా దుష్ప్రచారం చేస్తోంది. ఈ మీడియా వాస్తవాలను మరుగున పెడుతోంది. ఫేక్ న్యూస్‌ని జనాల్లోకి పంపుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన న్యూస్‌ని వక్రీకరించి పెద్ద ఎత్తున దాన్ని సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. యువనాయకత్వాన్ని, జిల్లాలో కొత్తగా ఏర్పడిన నాయకత్వాన్ని బలహీనపరచాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంచి వాతావరణం ఉంది. కుటుంబ పరిపాలన నుంచి కూటమి పరిపాలనలోకి వచ్చాం. టీడీపీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసీపీ ప్రవర్తిస్తోంది. రాంగ్ మీడియా రాంగ్ ఇన్ఫర్మేషన్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తోంది. మాకు ప్రతిపక్షమైన వారి కాళ్లకు దండాలు పెట్టాల్సిన అవసరం మాకేమొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు.

## దక్షిణ భారతదేశంలో భామిని బ్లాక్ టాప్

- ప్రోత్సాహకంగా రూ.1.50 కోట్లు కైవసం

పార్వతీపురం, మహానాడు: నీతి ఆయోగ్ డెల్టా ర్యాంకింగ్స్‌లో పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆశావహ (ఆస్పిరేషనల్) బ్లాక్ దక్షిణ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. భామిని ఆస్పిరేషనల్ బ్లాక్ సూచికలలో మంచి ర్యాంకింగ్‌ను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లోని 15 బ్లాక్‌లు, జోన్ – 3 కింద ఉన్న దక్షిణ భారతదేశంలోని (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక) రాష్ట్రాల్లోని దాదాపు వంద బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ ప్రతి త్రైమాసికంలో సూచికల సాధనను విశ్లేషిస్తుంది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన బ్లాకులను ప్రకటిస్తుంది. ఈ త్రైమాసికంలో భామిని ఆస్పిరేషనల్ బ్లాక్ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో ఉండడంతో ప్రోత్సాహకంగా రూ.1.50 కోట్లు పొందింది. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, జీవనోపాధి అభివృద్ధి, మౌలిక సదుపాయాల విభాగాల్లో నీతి ఆయోగ్ సూచికలలో భాగంగా పదో తరగతి పరీక్షలో 93 శాతం ఉత్తీర్ణత సాధించడంలో, వంద శాతం భూ ఆరోగ్య కార్డుల పంపిణీ, 20 గ్రామ పంచాయతీలను టిబి ముక్త్ భారత్ లో భాగంగా టిబి రహితంగా ప్రకటించడంలో, బతిలి, బాలేరు, భామిని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణులను వంద శాతం గుర్తించడం – నమోదు చేయడం, సహజ వ్యవసాయంలో ప్రోత్సాహం, పంట మార్పిడి, వందశాతం సబ్సిడీపై చిరు ధాన్యాలు విత్తనాల పంపిణీ, మొక్కజొన్న విస్తీర్ణం తొమ్మిది ఎకరాల నుంచి 250 ఎకరాలకు విస్తీర్ణంకు పెంచడం వంటి అంశాలలో మంచి ప్రగతి కనబరిచింది.

ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ 2023 మార్చి నెలలో ప్రారంభమైంది. పార్వతీపురం మన్యం జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించడమే కాకుండా, నీతి ఆయోగ్ సూచికలలో 2023 సంవత్సరంలో అగ్రస్థానంలో నిలిచి రూ.3.50 కోట్ల ప్రోత్సాహకాన్ని పొందింది.

కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఈ ఘనత సాధించిన అధికారులు,



సిబ్బందిని అభినందించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సూచీలను అనుసరించి ప్రోత్సాహక నిధులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే స్ఫూర్తితో బ్లాకు అభివృద్ధిలో ర్యాంకును కొనసాగించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తహీనత నియంత్రణను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బ్లాక్ కోఆర్డినేటర్ కె.మహేశ్వర్‌రావు, జిల్లా ప్లానింగ్ అధికారి పి.వీరరాజు పాల్గొన్నారు.

**నిమ్స్ సెక్యూరిటీ గార్డ్(అధికారి) రామారావును సస్పెండ్ చేయాలని ఆందోళన చేస్తున్న కార్మికులు**



### ఎమ్మెల్సీ రామచంద్రయ్య కుమారుడు విష్ణు మృతిపై సీఎం దిగ్భ్రాంతి

అమరావతి, మహానాడు:

తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య తనయుడు విష్ణుస్వరూప్ మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణుస్వరూప్ గుండె పోటుతో మరణించడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు.

## రోగాలు జయించే అరుదైన వ్యక్తి కొద్దిరోజుల్లో పుట్టబోతున్నాడు

- కృత్రిమ మేధస్సు అదుపు లేకుండా పోయే అవకాశం
- గ్రహాంతర జీవులతో సంబంధాన్ని ఏర్పరచుకునే అవకాశం
- నోస్ట్రాడమస్ అంచనా

(వాసు)

బ్రెజిల్ దేశానికి చెందిన పారాసైకాలజిస్ట్ అథోస్ సలోమ్‌కు ‘ లివింగ్ నోస్ట్రాడమస్ ‘ అనే మారుపేరు ఉంది. గతంలో, అతను కోవిడ్ –19 మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా దాడి సహా అనేక విషయాల గురించి అంచనాలు వేశారు. గతంలో ఆయన అంచనాలు నిజమని తేలింది. 2025లో జరగబోయే సంఘటనల గురించి అతను ఏమి చెబుతాడో తెలుసుకోవడం ఇప్పుడు ఆసక్తిని కలిగిస్తుంది. అన్ని రోగాలను జయించే ఒక వ్యక్తి త్వరలో పుట్టబోతున్నాడన్నది తాజాగా ఆయన చెప్పిన అతి పెద్ద రహస్యం.

2024 కేవలం నాలుగు రోజులు మిగిలి ఉంది. ప్రముఖ అంధ అధ్యాత్మకవేత్త బాబా వంగా, ప్రసిద్ధ పారా సైకాలజిస్ట్ లివింగ్ నోస్ట్రాడమస్ వంటి వారి అంచనాలకు పునరుజ్జీవింపజేసే ఆసక్తితో పాటు, మున్ముందు ఏమి జరుగుతుందో అనే ఉత్సుకత పెరుగుతోంది. ఈ దార్శనికులు 2025లో ఏమి ఊహించారో తెలుసుకోవాలని చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన పారా సైకాలజిస్ట్ అథోస్ సలోమ్, “లివింగ్ నోస్ట్రాడమస్” గా భావిస్తుంటారు. ఈ క్రమంలోనే రాబోయే సంవత్సరానికి కొన్ని అద్భుతమైన సూచనలను చేశారు.

లివింగ్ నోస్ట్రాడమస్ గా పేరొందిన అథోస్ సలోమ్ పెద్ద వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే తన నాలుగు అంచనాలు నిజమయ్యాయని, వచ్చే ఏడాది కూడా తాను చెప్పబోయే సమాచారం నిజమవుతుందంటున్నారు. బ్రెజిల్‌కు చెందిన 37 ఏళ్ల అథోస్ సలోమ్, కోవిడ్ మహమ్మారి, ఉక్రెయిన్‌పై దాడి, బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ మరణాన్ని తాను ముందే ఊహించినట్లు పేర్కొన్నారు.

అతను 16వ శతాబ్దపు ప్రవక్త నోస్ట్రాడమస్‌తో పోల్చుతుంటారు. అతని మరణానికి శతాబ్దాల తర్వాత అతని ప్రవచనాలు చర్చనీయాంశంగా మారాయి. వాటిలో కొన్ని నిజమయ్యాయి



కూడా. అథోస్ వచ్చే ఏడాది తాను చెప్పిన ఎన్నో అంచనాలు నిజమవుతాయంటున్నారు అథోస్ సలోమ్.

లివింగ్ నోస్ట్రాడమస్” అని పిలవబడే అథోస్ సలోమ్ 2025లో జరగబోయే ముఖ్యమైన అంశాలను అంచనా వేశారు. వీటిలో జన్యుపరంగా మార్పు చెందిన మానవుల అభివృద్ధి, కృత్రిమ మేధస్సు అదుపు లేకుండా పోయే అవకాశం ఉందన్నారు. గ్రహాంతర జీవులతో సంబంధాన్ని ఏర్పరచుకునే అవకాశం ఉన్నాయన్నారు.

కోవిడ్–19 మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో సహా ప్రధాన ప్రపంచ సంఘటనల ఖచ్చిత మైన అంచనాల చెప్పి సలోమ్ ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

## సాలూరులో 100 పడకల ఆసుపత్రి పనులు పునఃప్రారంభం

సాలూరు/పార్వతీపురం, మహానాడు: సాలూరులో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు రాష్ట్ర మహిళాశిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు పట్టణంలో శరవేగంతో పునఃప్రారంభమౌతున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణన్ని మంత్రి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లా డుతూ 2019లో ఎమ్మెల్సీగా, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేసిందని తెలిపారు.

వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిం దన్నారు. గిరిజన, పేద ప్రజల చిరకాల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణమని తెలిపారు. ఎక్కువ పంచాయితీలు ఉన్న సాలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ ప్రాంతంలో ఆపద వస్తే సాలూరులో ముప్పై పడకల ఆసుపత్రి మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితులలో విజయనగరం, విశాఖపట్నం పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. మార్గమధ్యలో పెషేంట్లు మరణించారనే వార్త తెలిసినప్పుడు చాలా బాధగా ఉంటోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్ళామని, ముఖ్యమంత్రి స్పందిస్తూ తక్షణమే నాలుగు కోట్ల రూపాయల



నిధులు ఆసుపత్రి నిర్మా ణానికి మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. రాబోయే మూడు నెలల్లో వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేసి సాలూరు ప్రజలకు అంకితమిస్తామని మంత్రి తెలిపారు.

అతి త్వరలోనే నాణ్యమైన, పూర్తి స్థాయిలో వైద్యానికి అవసరమైన పరికరాలతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తామని, ఆసుపత్రికి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా సోలార్ పేనల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అంతకముందు మంత్రి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. రూ.10.80 లక్షలతో నిర్మించిన గర్భిణుల బర్త్ వెయిటింగ్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డిప్యూటీ డి. ఎమ్. హెచ్. ఓ డా.కె.వి.ఎస్ పద్మావతి, సాలూరు ప్రాంతీయ హాస్పిటల్ మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ ఎ.కె.రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం ఎమ్మెల్యే ఇంటికి సోలార్ పవర్!

- 3 కె.వి కెపాసిటీతో రెండు యూనిట్లు ఏర్పాటు
- పీఎం సూర్య ఘర్ పథకం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- కరెంటు బిల్లులను ఆదా చేసుకోండి
- స్వగృహంలో ‘పవర్’ను ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, మహానాడు: పీఎం సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా త్రీ కేవీ సామర్థ్యంతో రెండు యూనిట్లను శ్రీకాకుళం శాసన సభ్యుడు గొండు శంకర్ స్వగృహానికి ఏర్పాటు చేసుకున్నారు. సోలార్ పవర్ యూనిట్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పీఎం సూర్యా ఘర్ పథకం ద్వారా సోలార్ పవర్ ను ప్రతి ఒక్కరు గృహాలకు వినియోగించుకుంటే కరెంట్ బిల్లులు చాలావరకు తగ్గుతాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం సమకూరుస్తున్న సబ్సిడీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటే అయిదేళ్ళల్లో కట్టవలసిన కరెంటు బిల్లు ద్వారా ఈ సోలార్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని, తర్వాత మిగులు విద్యుత్‌ను గ్రిడ్డుకు, ఇతర అవసరాలకు



అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ సోలార్ పవర్ పథకానికి దరఖాస్తు చేసిన 15 రోజుల్లో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేయడంతో ఎలక్ట్రికల్ ఎస్ఈ, ఈఈ, ఇతర సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి, ఈఈ, ఏడీఈ, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## పేదల విద్యకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట

- విద్యతోనే ఉజ్వల భవిత
- ఎంజెపి బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సవిత

తిరుపతి: చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం ఐతేపల్లిలోని ఎం జె పి బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనికీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఈ సందర్భంగా హాస్టల్‌లోని అన్ని గదులను ,బాత్ రూమ్‌లను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను కలసి ఉపాధ్యాయులు భోదిస్తున్న తీరును, హాస్టల్‌లోని భోజన సదుపాయం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.





భోజనం సరిగ్గా పెడుతున్నారా, చదువు బాగా చెపుతున్నార అని విద్యార్థులును అడిగి తెలుసుకున్న మంత్రి సవిత అనంతరం విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అందరూ కష్టపడి



చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సవిత తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, కొంత మంది సెల్ ఫోన్లు చూసి చెడు దోవ పడుతున్నారని తెలియచేసారు. అందుకే ఇప్పటి నుండే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అందుకనుగుణంగా ముందుకెళ్లాలని మంత్రి తెలిపారు.



అవనిగడ్డలో జరిగిన దివ్యాంగుల కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 50 లక్షలు విలువైన పరికరాలను పంపిణి చేసిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి



మడకశిర పట్టణం ప్రభుత్వ బాలికల పాఠశాల నందు భోజనం వసతులను పరిశీలించిన మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు ఎంఎస్ రాజు

6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 29, డిసెంబర్ 2024





# వైసీపీ హయాంలో టీటీడీలో రూ.100 కోట్లు పంచుకున్నారు

- త్వరలో దొంగలను శ్రీవారి భక్తుల ఎదుట నిలబెడతాం
- సమగ్ర విచారణకు డీజీపీకి వినతి పత్రం అందించాం
- టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి

**అమరావతి, మహానాడు:**

గత అయిదేళ్లలో టీటీడీలో ఏవేవి అవకతవకలు జరిగాయో వాటిని ఏవిధంగా మరుగుపరిచారో మాట్లాడాము.. కానీ జగన్ అధికారంలో ఉండటంతో టీటీడీ చైర్మన్ ధర్మారెడ్డి వాటిని తొక్కి పెట్టారు. ఈరోజు బోర్డు సభ్యునిగా భానుప్రకాష్ రెడ్డి ఉండటంతో తీర్మానాలలో ఇవేమి జరిగాయో మొత్తం తెలుస్తున్నాయి. దేవుడి సొమ్మును రక్షించటం కోసం డీజీపీ ని కలిసి ఒక రిప్రెసెంటేషన్ ఇచ్చామని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మీడియా ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. అలాగే టీటీడీ బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి మీడియాతో ఏమన్నారంటే.. ప్రపంచంలో అతి పెద్ద హిందూ ధార్మిక క్షేత్రం టీటీడీ. స్వామి వారికి కోట్లాది రూపాయలు సమర్పించుకుంటారు. అలాంటి స్వామి వారి డబ్బుని సైతం గత ప్రభుత్వం పక్క దారిపట్టించింది. పరకాయమణి లో హుండీ లెక్కింపు ల్లో రవికుమార్ అనే వ్యక్తి డబ్బుని దొంగతనం చేశారు. విజిలెన్స్ అధికారులకు దొరికాడు. డబ్బుని రికవరీ చేయాల్సిన అధికారులు చేయకుండా పక్కదారి పట్టించారు.

టీటీడీ బోర్డులో ఉన్న వారు ఉన్నత అధికారులు అతన్ని ఏవిధంగా తప్పించాలి... ఆ డాలర్స్ ని ఏవిధంగా పంచుకోవాలి అని ఆలోచన చేశారు. ఆ దొంగ నుంచి గజ దొంగలు వాటాని



పంచుకున్నారు. ఈ వాటాల్లో ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఎవరెవరు ఉన్నారనేది త్వరలో బయట పెట్టబోతున్నాం. పాత్రదారులు, సూత్రధారులు, వాటాదారులు త్వరలో శ్రీవారి భక్తుల ముందు బయట పెడతాం. దీనిపై ఏంక్వయిరీ కమిషన్ వేయాలని డీజీపీ కి వినతి పత్రం అందించాం. టీటీడీ విజిలెన్స్ అధికారి ఒక రిపోర్ట్ ఇచ్చారు. టీటీడీ మీద ఒక పోలీస్ అధికారి ఒత్తిడి మేరకు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆ నివేదికలో ఉంది. ఎవరు ఆ అధికారి అన్నది వాస్తవాలు బయటకి రావాలని కోరుకుంటున్నాం. 100కోట్ల పై చిలుకు దోపిడీ జరిగింది. దీనిపై జ్యూడిషియల్ ఏంక్వయిరీ వేయాలని కోరుతున్నాం. ఎవరిని వదిలిపెట్టం శ్రీవారి భక్తుల ముందు ఈ దొంగలని నిలబెడతాం. కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం లోతుగా విచారణ చేపట్టాలని కోరారు.





**వరద బాధితుల సహాయార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు, పెన్షనర్స్ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో శనివారం కలిసి ఉద్యోగుల తరపున రూ.1,18,36,798, పెన్షనర్స్ తరపున రూ.71.59 లక్షల చెక్కును విరాళంగా అందించారు. వీరిని సీఎం అభినందించారు. అంతకముందు టీటీడీ అర్చకులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.**

# జగ్గి రెడ్డి మేనమామ ప్రభుత్వ భూమి కబ్జా!

- ఉద్యోగం పేరుతో రూ.6 లక్షలకు టోకరా..
- భూ కబ్జాలు, ఇతర సమస్యలపై పలువురు వినతి
- అర్జీలు స్వీకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, మంత్రి ఆనం, ఎమ్మెల్యే బడేటి

**మంగళగిరి, మహానాడు:**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి 2.83 ఎకరాలను మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రోద్భలంతో అతని మేనమామ, గోపాల పురం మాజీ సర్పంచ్ పద్మనాభ రెడ్డిలు ఆక్రమించుకున్నారని దీనిపై కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ లో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని.. వైసీపీ నేతల భూ కబ్జాపై విచారణ



చేపట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భవనాల కోసం ఆ స్థలాన్ని వినియోగించాలని అర్జీ దారుడు కోట చంద్ర శేఖర్ శనివారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే బడేటి చంటిలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- కోనసీమ జిల్లా, అమలాపురానికి చెందిన రాజులపూడి ఆరుద్ర విజ్ఞప్తి చేస్తూ ఆస్తుల విషయంలో తమ బంధువులు రాజులపూడి సోమశేఖర్, భరత్ లనుండి తమకు రక్షణ కల్పించి.. తమపై దౌర్జన్యానికి దిగిన వారి మీద చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.
- పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన తేజస్విని విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారిడి ఆరోగ్య పరిస్థితి భాగోలేదని.. బ్రెయిన్ డ్యామేజ్ అయ్యిందని బ్రెయిన్‌కు ఆక్సిజన్ సరిగ్గా అందక ఇబ్బంది పడుతున్నట్టు డాక్టర్ చెప్పారని.. దయ చేసి తన కుమారుడి ఆరోగ్యం కోసం సాయం చేయాలని ఆమె నేతలకు విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా, ఆదోని టౌన్‌కు చెందిన ఎస్.శిరాజుద్దీన్ విజ్ఞప్తి చేస్తూ.. తాము పొలం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించాక పొలం యజమాని సయ్యద్ జిలాన్ బాష తమకు పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయించకుండా ఇబ్బంది పెడుతున్నారని.. దీనిపై కోర్టు కూడా తమకు పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని సయ్యద్ జిలాన్ బాషను ఆదేశించినా పట్టించుకోవడంలేదని. అతనిపై చర్యలు తీసుకొని తమకు పొలాన్ని రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- శ్రీకాకుళం జిల్లా, హిరమండలం కొల్లి వలస గ్రామానికి చెందిన భవిరి సింహాచలం విజ్ఞప్తి చేస్తూ.. వంశధార ప్రాజెక్ట్ కింద తమ ఇల్లు పోయి ఆధారం లేక ఇబ్బంది పడుతున్నామని, తాము కోల్పోయిన ఇంటికి ప్యాకేజి రాలేదని.. దయచేసి తమకు రావాల్సిన ప్యాకేజి ఇప్పించి అలాగే ఇండ్ల స్థలాన్ని మంజూరు చేయాలని వారు వేడుకున్నారు.
- గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామానికి చెందిన కేళావత్ రాధ విజ్ఞప్తి చేస్తూ.. తమ డ్వాక్రా గ్రూప్‌లీడర్ వెలగా అరుణకుమారి, యానిమేటర్ లక్ష్మీ తిరుపతమ్మలు గ్రూప్ సభ్యులు కట్టిన డబ్బులు



సొంత అవసరాలకు వాడుకొని అకౌంట్‌లో జమ చేయలేదని.. దీనిపై వారిని ప్రశ్నిస్తే మీకు చేతనైంది చేసుకోమని బెదిరిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని ఇలాంటి మోసగాళ్లు వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

- ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన పదిలం బస్వంతి (13 ఏళ్ళు) విజ్ఞప్తి చేస్తూ.. తమ తల్లిదండ్రులు ఇరువురు ఇటీవలఆనారోగ్యంతో మృతిచెందారని.. తమకు ఎవరూ ఆధారంలేరని తన చదువుకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని ఆమె నేడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- అనంతపురం జిల్లా, శింగనమలకు చెందిన పలువురు నాయి బ్రాహ్మణలు విజ్ఞప్తి చేస్తూ.. దేవాలయాల్లో వాయిద్యం వాయిస్తూ పని చేయుచున్న తమకు దేవాదాయ శాఖ స్థలాల్లో ఇళ్ల ఏర్పాటు చేసుకొనుటకు కొంత స్థలం కేటాయించాలని వారు వినతి పత్రం అందిచారు.
- ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ చిట్టినగర్ కు చెందిన కొల్లి దుర్గారావు విజ్ఞప్తి చేస్తూ.. బుంగా తిమోతి అనే వ్యక్తి తనకు పోస్ట్ ఆఫీసులో ఉద్యోగాలు పడ్డాయని చెప్పి తనకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి తన వద్ద రూ. 6,00,000 తీసుకుని మోసం చేశాడని అతనిపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

# జవహర్ బాబుపై దాడి... రాష్ట్ర యంత్రాంగంపై జరిగిన దాడిగా భావిస్తాం

- అహంకారం, ఆధిపత్య ధోరణితో అధికారులపై వైసీపీ నాయకులు దాడులు
- 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు
- అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా ప్రవర్తిస్తే కఠినంగా ఉంటాం
- రాయలసీమ యువతలో ఎలాంటి దాష్టీకాలను అయినా ఎదిరించే ధైర్యం రావాలి
- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
- గాలివీడు ఎంపీడీవోను పరామర్శించి, మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**కడప, మహానాడు:**

'అహంకారం నడి నెత్తికి ఎక్కిన వైసీపీ నాయకులు అధికారులపై దాడులు చేస్తున్నారు. వీళ్లను ప్రశ్నిస్తే ఎవరైనా ఒకటే.. వీరి ఆధిపత్యం ఒప్పుకోకపోతే ఎవరి మీదనైనా దాడులకు దిగే స్వభావం చూపిస్తార'ని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తమను ప్రశ్నించే వాళ్లను, ఎదురు చెప్పే వాళ్లను వైసీపీ నాయకులు దాడి చేసి భయపెట్టడం నైజంగా మార్చుకున్నారని చెప్పారు. ఇలాంటి వారి అహంకారం దించుతాం.. తోలు తీసి కింద కూర్చోబెడతామని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి చేసిన దాడి అధికార యంత్రాంగం మొత్తం మీద చేసిన దాడిగా భావిస్తున్నామని స్పష్టం చేశారు.

శుక్రవారం మధ్యాహ్నం అధికారిక విధుల్లో ఉన్న గాలివీడు మండలం ఎంపీడీవో జవహర్ బాబు పై వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి సుమారు 20 మంది అనుచరులతో వచ్చి కార్యాలయంలోనే దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలు పాలైన జవహర్ బాబుని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో విషయం తెలిసిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. జవహర్ బాబుని కలిసి పరామర్శించేందుకు కడప రిమ్స్ ఆసుపత్రికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పలు ఆరోగ్య సమస్యలు ఉన్న దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలోనే ఉన్న జవహర్ బాబు కుటుంబసభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

అనంతరం ఆసుపత్రి బయట మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "విధుల్లో ఉన్న ఎంపీడీవో జవహర్ బాబుపై దాడికి పాల్పడిన వ్యక్తి చట్టం గురించి తెలిసిన వ్యక్తి. గతంలో ఏపీ స్టేట్ లా ప్రాసిక్యూషన్ ఆఫీసర్ గా ఉన్నారు. చట్టాలు గురించి తెలిసిన వ్యక్తి. అలాంటి వ్యక్తి కూడా మండలానికి కలెక్టర్ వంటి అధికారి అయిన ఎంపీడీవోపై భౌతిక దాడికి పాల్పడడం అనాగరికం.. హేయం.

ఆ వైసీపీ నాయకుడి అమ్మగారు ఎంపీపీగా పని చేస్తున్నారు. ఆమె ప్రజాప్రతినిధి అయితే ఆమె కార్యాలయ తాళాలు ఆమెకే ఇవ్వాలి. ఆ కార్యాలయ తాళాలు ఇవ్వను అని నిబంధనలు గురించి చెబితే ఎంపీడీఓ జవహర్ బాబు పై తీవ్రంగా దాడి చేయడం అప్రజాస్వామికం.

ఈ దాడి చిన్న విషయం కాదు. రాష్ట్రంలో 640 పైచిలుకు మండలాలు ఉన్నాయి. ప్రతి మండలానికి ఎంపీడీఓ అంటే అభివృద్ధికి బాధ్యత వహించే వ్యక్తి. అలాంటి ఎంపీడీఓపై అహంకారంతో ఇష్టం వచ్చినట్టు దాడి చేయడం ఏమిటి? ఇది



**కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును పరామర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. శ్రీ జవహర్ బాబు ఆరోగ్య పరిస్థితిని వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు.**

ఒక్కరి మీద జరిగిన దాడిగా మేము భావించడం లేదు. రాష్ట్ర యంత్రాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నాం. ఎంతటి వారు ఉన్న సరే చట్టం ముందుపెడతాం. చట్టం తెలిసిన వారైనా ఈ విషయంలో ప్రజలకు అధికార యంత్రాంగానికి జవాబు చెప్పి తీరాల్సిందే. ప్రజల కోసం పనిచేస్తున్న అధికారులపై భౌతిక దాడులకు పాల్పడితే వారి ఆత్మస్థైర్యం పూర్తిగా దెబ్బ తింటుంది. భవిష్యత్తులో కూడా బలంగా పని చేయలేరు. అధికార యంత్రాంగాన్ని భయపెట్టాలని భావిస్తే మేం చూస్తూ ఊరుకోం.

## 11 సీట్లు ఇచ్చినా బుద్ధి రాలేదు

వైసీపీ నాయకులను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన వారి అహంకారం తగ్గలేదు. అహంకారంతో కొట్టుకొని ఈ పరిస్థితికి వచ్చారు. ప్రస్తుతం ఎంపీడీవో జవహర్ బాబు పై దాడి చేసిన జల్లా సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తికి దాడులు చేయడం కొత్త కాదు. గతంలో కూడా ఎంపీడీవోగా పనిచేసిన ప్రతాప్ అనే అధికారిపైనా ఇదే జిల్లా సుదర్శన్ రెడ్డి దాడి చేశారు. శేఖర్ నాయక్, శ్రీనివాసులు రెడ్డి అనే అధికారులు మీదా దాడి చేశారు. ఇది మా రాజ్యంగాం అనుకొని ఇష్టానుసారం అందరి పై దాడులు చేస్తున్నారు. చట్టం ముందు ఎవరైనా ఒక్కటే. వీరి ఆధిపత్య అహంకారాన్ని తగ్గించుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. వారికి ఎదురు చెబితే దాడి చేస్తున్నారు.

## తీవ్రంగా గాయపరిచారు...

ఎంపీపీకి మాత్రమే తాళాలు ఇస్తామని చాలా మర్యాదగా, హుందాగా చెప్పిన జవహర్ బాబుపై ఇష్టానుసారం దాడి చేశారు. గడియ వేసి దాడికి తెగబడ్డారు. ఇది క్షమించరాని నేరం. జవహర్ బాబుకి గతంలో ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. హైబీపీతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. భౌతికంగా దాడి చేయడమే కాకుండా ఆయన కులాన్ని కూడా దూషించి.. సుదర్శన్ రెడ్డి తన అహంకారాన్ని మరోసారి చూపించారు. వీరి ఆధిపత్యాన్ని ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై దాడి చేయడం అలవాటుగా మారింది.

ఇది గత ప్రభుత్వం అని, ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది అని అనుకుంటున్నట్టు ఉన్నారు. తప్పు జరిగితే చూస్తూ ఊరుకునే వ్యక్తిని కాదు. ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న నేను తప్పు చేసినా బలంగా శిక్ష పడాలి అని భావించే వ్యక్తిని. అలాంటిది అధికారిక విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడి చేయడం తీవ్రంగా పరిగణిస్తాం. సంఘటన జరిగిన వెంటనే కలెక్టర్ ఎస్పీలతో మాట్లాడి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.

## అధికారులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజల కోసం విధులు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగంపై దాడులు చేస్తే ఏ మాత్రం సహించేది లేదు. నిబద్ధతగా పనిచేసే అధికారులకు కూటమి ప్రభుత్వం తోడుగా ఉంటుంది. అధికారుల మీద భౌతిక దాడులు పాల్పడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని పవన్ హెచ్చరించారు. ఇలా అహంకారంతో దాడులు చేసే వారికి ఎలాంటి శిక్ష పడాలో అలాంటి శిక్ష పడుతుంది. ప్రజల విషయాల్లో కూటమి ప్రభుత్వం త్రికరణ శుద్ధిగా పని చేస్తుంది. జవహర్ బాబు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు అని ఇక్కడికి రాలేదు. నేను ఈ రోజు ఇక్కడికి రావడానికి కారణం రాజకీయాలకు అతీతంగా, కులాలకు అతీతంగా కష్టపడి పని చేసే అధికారులకు ధైర్యం చెప్పడానికి వచ్చాను. విధులు నిర్వర్తిస్తున్న వారిపై ఇష్టానుసారం భౌతిక దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదు. కేసులో ఉన్న అందర్నీ తప్పనిసరిగా పట్టుకోవాలని తప్పించుకున్న తొమ్మిది మందిని



కూడా వెంటనే పట్టుకోవాలని ఎస్పీ కి చెప్పాం. ఈ కేసులో నిందితులందరికీ కౌన్సెలింగ్ ఇచ్చి, చట్టపరంగా శిక్ష పడేలా చూస్తాం.

## రాయలసీమ యువతలో చైతన్యం రావాలి

బాధితుడైన ఎంపీడీవో జవహర్ బాబు భార్య భయపడుతున్నారు. అలాంటి పరిస్థితికి ఇక్కడ ప్రజలను కొందరు తీసుకొని వచ్చారు. ఆ పార్టీ నాయకుడికి సూచిస్తున్నాను... వాళ్ల పార్టీలో ఇలాంటి దౌర్జన్యం చేసే వారిపై దృష్టి పెట్టి సరి చేసుకోవాలి. ప్రజలు ఇలాంటి బెదిరింపులను ఎదిరించి 11 సీట్లు ఇచ్చినా వాళ్ళకి బుద్ధి రాలేదు. రాయలసీమ ప్రజలకు... ముఖ్యంగా యువతకు, మహిళలకు నేను చెబుతున్నది ఒక్కటే. దేనికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. ఇలాంటి దాడులు, దౌర్జన్యాలతో పేట్రేగిపోయినప్పుడు కచ్చితంగా యువత ప్రశ్నించాలి. అవసరమైతే దాడులు చేసే వారికి ఎదురు తిరగాలి.

ఓటు వేసేశాం అక్కడితో పని అయిపోయింది అనుకోవద్దు. కచ్చితంగా మార్పు యువత నుంచే రావాలి. తప్పు చేసేవారు ఎంతటి వారైనా యువత వారిని వదిలిపెట్టదు. ఆఖరికి కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న దళిత అధికారులకు కూడా రక్షణ కరవైంది. వారు ప్రజల కోసం స్వేచ్ఛగా పని చేయలేని పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి నాయకులను మళ్లీ మరోసారి ఎన్నికల్లో పాల్గొననీయకుండా యువతే చేయాలి. ఇలాంటి నాయకులు మాకు అక్కర్లేదు అని ప్రజలే బలంగా చెప్పాలి. రాయలసీమ యువతకు అండగా నిలుస్తాం. మేం ఆ కుటుంబానికి అండగా నిలుస్తాం. దీనిపై కలెక్టర్ ఎస్పీలకు తగు ఆదేశాలు ఇస్తాం. రాయలసీమలో అహంకారం తలకెక్కి ఆధిపత్యం కోసం ఎంతకైనా తెగించే వారిని చట్టానికి అప్పగిస్తాం. యువత కూడా చైతన్యవంతులై ఈ దాష్టికాలను ఎదిరించాలి" అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి, కడప కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కడప జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
7
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 29, డిసెంబర్ 2024




బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవిత చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి మధ్యాహ్నం విందుకు వచ్చిన సందర్భంగా వారితో ముచ్చటిస్తున్న మంత్రి సవిత




## కువైట్‌లో చిక్కుకున్న తిరుపతి జిల్లా వాసి

- మంత్రి నారా లోకేష్ సాయంతో స్వస్థలానికి చేరిక

అమరావతి, మహానాడు: జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి.. అక్కడ ఎదురైన విపత్కర పరిస్థితులు తాళలేక సాయం అర్థించిన వారికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు వివిధ దేశాల్లో చిక్కుకున్న సుమారు 25 మందిని రక్షించి స్వస్థలాలకు చేర్చారు. తాజాగా ఏజెంట్ల చేతిలో మోసపోయి కువైట్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న యల్లంపల్లి లక్ష్మిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకువచ్చి కుటుంబసభ్యుల వద్దకు చేర్చారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ కు చెందిన లక్ష్మి బతుకుదెరువు కోసం కువైట్ వెళ్లారు. అక్కడ యజమాని నిత్యం వేధింపులకు పాల్పడటంతో పాటు గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తుండటంతో రక్షించాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను అభ్యర్థించారు. దీంతో తన టీం ద్వారా లక్ష్మిని కాపాడి స్వస్థలానికి చేర్చారు. సాయం కోరిన వెంటనే స్పందించి ఆదుకున్న మంత్రి నారా లోకేష్ కు లక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



తిరువూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మూడువ విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



మర్దగూడలో కాఫీ రైతులతో మాట్లాడుతున్న జీసీసీ.చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్



ఢిల్లీలోని నిగమ్ భోధ్ ఘాట్‌లో జరిగి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క.



దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు హాజరై ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు

## వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు చెల్లవ్!

- జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
- టీటీడీ ఈవో శ్యామలరావు కీలక ప్రకటన



తిరుపతి, మహానాడు: వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) కీలక ప్రకటన చేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాలకు పది రోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలిపింది. అంతేగాక ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించింది.

వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ ఈవో శ్యామల రావు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన శనివారం డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం రూ. 300 విలువ చేసే 1.40లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల చేశామని తెలిపారు.

జనవరి 8 నుంచి 19వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే జనవరి ఏడోతేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆలయంలో వృద్ధులు, మహిళల పట్ల సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు తెలుపుతూ.. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జగన్ అవినీతి ఫలితం... రూ.1,29,000 కోట్ల విద్యుత్ భారం!

- మళ్ళీ ఛార్జీల పెంపు అంటూ ధర్నాలు సిగ్గుచేటు
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విమర్శ



అనంతగిరి, మహానాడు: రాష్ట్ర విభజన తర్వాత22.5 మిలియన్ యూనిట్ల లోటుతో 2014లో చంద్రబాబు పాలన ప్రారంభమయ్యింది. 2019లో టీడీపీ ప్రభుత్వం మిగులు విద్యుత్‌ను జగన్ రెడ్డి చేతిలో పెట్టారు. ఆ మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించిన జగన్ ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ వనరులున్న ఏపీలో విద్యుత్ సంక్షోభం తెచ్చారని, నేటి విద్యుత్ భారాలకు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలేనని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. అనంతగిరిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అయి దేళ్లలో 10సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారు.

జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పయారు. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారు. దీని వల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేది.

ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేది ఈ రాష్ట్రం. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డిసరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణమని ఆయన అన్నారు. ఇన్ని కార్యక్రమాలకు పాల్పడ్డ వైసీపీ నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేట్టని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మాజీ ఎంపీటీసీ దొన్ను, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు జోగులు నిర్మల, యూనిట్ ఇన్‌ఛార్జీలు లక్ష్మణరావు, టీడీపీ నాయకులు జగన్, చిరంజీవి, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ భారాల పాపం జగన్ రెడ్డిదే!

- మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి, మహానాడు: దొంగే దొంగ దొంగ అని అరిచిప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తారు. అదే రీతిన వైసీపీ నాయకులు నిన్న విద్యుత్ ఛార్జీల పెంపుపై ధర్నాల తీరు కూడా గత ఐదేళ్ల తప్పు



లనుకప్పిపుచుకునేందుకు విద్యుత్ ఛార్జీల పెంచారంటూ అబద్ధపు ధర్నాలు నిర్వహించారని ఏపీ హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యుత్ వ్యవస్థను వైసీపీ పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఏదైనా వ్యవస్థను నిలబెట్టి దాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే స్వార్థం, పక్షపాతం వదలుకొని ప్రజల క్షేమం కోరి పనిచేయాలి... కాని గత వైసీపీ ప్రభుత్వం ప్రతి వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. స్వార్థం, అనుభవ రాహిత్యం, తమ వారికి ప్రజల సొమ్ము దోచిపెట్టాలనే గుణంతో జగన్ పాలన సాగించాడు. అందుకే విద్యుత్ రంగం గత ఐదేళ్లు భ్రష్టు పట్టిపోయిందన్నారు.

దాదాపు 23 మిలియన్ యూనిట్ల లోటులో చంద్రబాబు ప్రభుత్వ పాలన 2014లో ప్రారంభమైంది. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి జగన్ చేతిలో పెట్టారు. గత ఐదేళ్లు పాలించిన జగన్ రెడ్డి... ఈ రోజు విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యుత్ ఛార్జీల పెంపు చేశారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ ఉత్పత్తికి అనేక సంస్థలు ఉన్నాయి.

కేవలం జగన్ తన అవినీతి, కక్ష సాధింపు చర్యల మూలంగానే ఈ విద్యుత్ వ్యవస్థకు నేడు ఈ దుస్థితి పట్టింది. గత ఐదేళ్ల జగన్ పాలనలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై జగన్ వేశారు. ఇది అంతా గుర్తుపెట్టు కోవాలి. వైసీపీ నాయకులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి అన్నారు.

మైలవరం సోలార్ ప్లాంట్‌పై దాడి చేసి ధ్వంసం చేశాడు. చట్ట విరుద్ధంగా పీపీఏలు రద్దు చేసుకోవడంతో 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని కోల్పోవడం జరిగింది. వారిని పోత్సహించి ఉంటే మరో 10 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేది. విద్యుత్ మరింత తక్కువ ధరకే ప్రజలకు అందజేసేవాళ్లం. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారులు నమ్మకం కోల్పోయేలా గత ఐదేళ్ల పాటు జగన్ రెడ్డి పాలన సాగించాడు చేశాడు. ఇంటర్ నెషనల్ బ్యాంకింగ్ వ్యవస్థలు, ఫైనాన్షియల్ సంస్థలు ఏపీకి అప్పులు ఇచ్చేందుకు భయపడ్డాయి. కానీ నేడు చంద్రబాబు వచ్చాక అన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయి. విద్యుత్ కానీ ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. గత ప్రభుత్వం చేసుకున్న పీపీఏ రద్దు చేయకుండా ఉండి ఉంటే కొన్ని వేల మేగావాళ్లు ఉత్పత్తి పెరిగేది. ఉద్యోగ అవకాశాలు కూడా లభించేవన్నారు.



## లక్షా ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయల భారం జగన్ అవినీతి వల్లే

- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట: మాజీ ముఖ్యమంత్రి జగన్ నాడు చేసిన అవినీతి విద్యుత్ వ్యవస్థను నాశనం చేయడమే కాక ప్రజలపై చార్జీల భారం పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.వాడపాలెం కార్యాలయం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ అవినీతి, అసమర్థతతో లక్షా ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీ పీ ఏ) ద్వారా 25 సంవత్సరాలకు యూనిట్ విద్యుత్తు ధర 4.86 రూపాయలకు సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుంటే దాన్ని నిర్వీర్యం చేసి జగన్ అవినీతి కోసం కొత్త దారులు తొక్కారని అన్నారు.

## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు

- కూటమి ప్రభుత్వం రాకతో అన్నక్యాంటీన్లకు జవసత్వాలు
- పేద వర్గాల్లో వెల్లివిరిస్తున్న సంతోషం
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ: అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. పేదల ఆకలి తీర్చేం దుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరచుకోవడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోందని ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం నందిగామ పట్టణంలోని అన్న



క్యాంటీన్ సందర్శించారు. నల్లాని బల్లెమ్మ గారి వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు రామ్మోహన్, రవి కుమార్ లు అన్న క్యాంటీన్లో అన్నదానం చేయడం పట్ల సౌమ్య వారిని అభినందించారు. నాయకులు కార్యకర్తలు వారి పుట్టినరోజులు వివిధ శుభకార్యాలు జరుపుకొని సందర్భంలో ఈ విధంగా అన్న క్యాంటీన్ లో అన్న సమారాధనకు సహకరిస్తున్న దాతలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగుల గళం పీజేఆర్

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్ధన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన



చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు.

08
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 29, డిసెంబర్ 2024

# మద్యం మత్తులో హెూంగార్డ్‌పై కానిస్టేబుల్ దాడి!

**మాచర్ల, మహానాడు:** విధి నిర్వహణలో ఉన్న హెూంగార్డుపై మద్యం మత్తులో ఉన్న ఏపీఎస్పీ కానిస్టేబుల్ విచక్షణా రహితంగా లాఠీతో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఏపీలోని పల్నా డు -మాచర్లలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నైట్ బీట్ నిర్వహిస్తున్న హెూంగార్డు శ్రీనివాస్ వద్దకు కానిస్టేబుల్ మల్లికార్జున పీకలదాకా మద్యం తాగి వచ్చి అకారణంగా అతనిపై దాడికి పాల్పడినట్టు సమాచారం.



బాధిత హెూంగార్డు వద్దని వారిస్తున్నా వినకుండా కానిస్టేబుల్ మల్లికార్జున కర్రతో అతని మీద దాడి చేశాడు. దీనికి సంబంధించిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. కాగా, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పట్టణ సీఐ తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# క్రికెటర్ నితీష్‌కు రూ. 25 లక్షల నజరానా!

- **ప్రకటించిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**







**విజయవాడ, మహానాడు:**
ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకున్న ఏపీకి చెందిన వైజాగ్ యువ క్రికెటర్ కె.నితీష్ కుమార్ రెడ్డి.. నేటి యువక్రీడాకారులకి ఆదర్శం అని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో తన తొలి టెస్ట్ మ్యాచ్ లోనే గొప్ప సెంచరీ సాధించిన కె.నితీష్ కుమార్ రెడ్డి ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని ఏసీఏ తరుపున రూ.25 లక్షల రూపాయలు నగదు పురస్కారం ప్రకటించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఇండియన్ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపేందుకు కేశినేని శివనాథ్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి చెందిన యంగ్ ప్లేయర్ నితీష్ కుమార్ రెడ్డి బ్యాటింగ్ దూకుడుకి ఆసీస్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు కనబడ్డాయన్నారు. స్టార్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాటపట్టిన సమయంలో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి సూపర్ బ్యాటింగ్‌తో సెంచరీ సాధించటం చాలా గర్వంగా ఉందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరుపున నితీష్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

నితీష్ కుమార్‌ను ప్రోత్సహించేందుకు ప్రకటించిన రూ.25లక్షల నగదు పురస్కారాన్ని ఆయన స్వదేశానికి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందిస్తామన్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌లో ఏపీకి చెందిన నితీష్ కుమార్ రెడ్డి ఆల్ రౌండర్‌గా మంచి ప్రతిభ కనబర్చటం ఏసీఏకు మంచి శుభపరిణామం అన్నారు. రంజీల్లో, అండర్ -16 విభాగంలో రాణించిన నితీష్ కుమార్ రెడ్డి.. కీలక సమయంలో తన ఉత్తమ ప్రతిభ కనబరచటం భారత దేశానికే కాదు...ఆంధ్రప్రదేశ్‌కి గర్వ కారణమన్నారు.

### జనవరిలో రెండు క్రికెట్ అకాడమీలు ప్రారంభం

ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులో తీసుకు వచ్చేందుకు ఏసీఏ కృషి చేస్తోందని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్న యంగ్ క్రికెటర్ నితీష్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకుని క్రికెట్ క్రీడాకారులు ఐపిఎల్, ఇండియన్ క్రికెట్ టీమ్ లో ఆడేవిధంగా తయారు కావాలన్నారు. వీరందరికి కావాల్సిన క్రీడావసతులను ఏసీఏ కల్పించబోతుందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న మూడు క్రికెట్ అకాడమీలో అనంతపురం, విజయనగరంలోని రెండు అకాడమీలు జనవరిలో ప్రారంభించనట్లు తెలిపారు. ఇక విజయవాడలో ఏర్పాటు చేయనున్న క్రికెట్ అకాడమీ సమ్మర్ లో ప్రారంభించనటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ అకాడమీలో క్రికెటర్స్ ఉచిత శిక్షణ, పౌష్టికాహారం అందించటం తోపాటు క్రీడాకారులకి అవసరమైన సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. క్రికెట్ రంగంలో ఏపీ నెంబర్ వన్ గా వుచ్చేందుకు ఏసీఏ తరుపున కృషి చేస్తామని ప్రకటించారు.

### అంతర్జాతీయ స్థాయిలో రెండు క్రికెట్ స్టేడియంలు

సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశంలోనే అత్యాధునిక వసతులతో కూడిన అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను అమరావతిలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్మించనుందని తెలిపారు. వైజాగ్ లోని క్రికెట్ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్లు, అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్లు నిర్వహిం చేందుకు వీలుగా రూ.45 కోట్లతో ఆధునీకరిస్తున్నట్టు చెప్పారు. ఇదే స్థాయిలో అమరావతి స్టేడియం కూడా ఉంటుందన్నారు. అదే విధంగా ఐపిఎల్ లో రాష్ట్రం తరుపు నుంచి ఒక టీమ్ వుండే విధంగా ఏసీఏ కృషి చేస్తుందని, అందుకోసం ముందుగా మౌలికసదుపాయాలపై దృష్టి పెట్టినట్టు తెలిపారు.

### శాప్, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులు

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి పనులు మార్చి నెల నుండి ప్రారంభమవుతాయన్నారు. ఆ స్టేడియంలో క్రికెట్ కాకుండా ఇతర క్రీడలకు ఉపయోగపడే విధంగా డెవలప్ చేయనున్నట్టు తెలిపారు. ఈ స్టేడియం ఒక్కటే కాకుండా విజయవాడలోని దండమూడి రాజగోపాల్ స్టేడియం, సింగ్‌నగర్‌లో వున్న మాకినేని బసవపున్నయ్య స్టేడియాలను శాప్, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆధునీకరించున్నట్లు చెప్పారు. 2027లో నేషనల్ గేమ్స్ రాబోయే సమయానికి అన్ని స్టేడియాల ఆధునీకరణ పనులు పూర్తి చేసి సిద్ధం చేయటం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ప్రకాశం డిస్ట్రిక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కారుశీల నాగేశ్వరరావు, ప్రకాశం డిస్ట్రిక్ అసోసియేషన్ మెంబర్ కె.బలరామ్, రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సెక్రటరీ మోపర్తి శేషరావు పాల్గొన్నారు.

## క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డికి వైఎస్ జగన్ శుభాకాంక్షలు

**తాడేపల్లి, మహానాడు:**
మెల్‌బోర్న్‌లో చిన్నవయసులోనే సెంచరీ సాధించిన నితీష్‌కుమార్ రెడ్డి అభినందనీయుడని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. 21 ఏళ్ల వయసులోనే ఈ ఘనత సాధించడం విశేషం.. ప్రపంచస్థాయి ఆస్ట్రేలియన్ జట్టు మీద నితీష్‌కుమార్‌రెడ్డి అద్భుతమైన ప్రతిభ కనపరిచారు. నితీష్ సాధించిన విజయం దేశం మొత్తానికి గర్వకారణం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గర్వపడేలా చేశారు. నితీష్ విజయం ఎంతోమంది క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం. నితీష్ మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నా వైఎస్ జగన్ అన్నారు.

## వైజాగ్ క్రికెటర్ నితీష్ రెడ్డికి అనకాపల్లి ఎం.పీ అభినందన

**అనకాపల్లి, మహానాడు:**
బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్బోర్న్ వేదికగాజరుగుతున్న నాలుగో టెస్టులో విశాఖ పట్నం యువకుడు నితీశ్ రెడ్డి సెంచరీ సాధించడం పట్ల అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్ అభినందనలు తెలిపారు.



టీమిండియా కష్టాల్లో ఉన్న సమయంలో వచ్చి అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న నితిశ్ రెడ్డి ఆట తీరు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది అన్నారు. ఫాలోఆన్ ప్రమాదంలో ఉన్న భారత్?ను అద్భుత శతకంతో ఆదుకొని చిరస్మరణీయ సెంచరీ సాధించిన నితీష్ రెడ్డి ఆట తీరు పట్ల ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఎంతగానో గర్వించిన సందర్భం అని పేర్కొన్నారు.



## సీఎం సతీమణి నారా భువనేశ్వరిని కుటుంబ సమేతంగా కలిసిన ఎంపీ కలిశెట్టి

- **ఆమె సేవలపై ప్రశంసల వర్షం**

**హైదరాబాద్, మహానాడు:** స్థానిక తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని కుటుంబ సమేతంగా విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పల నాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా భువనేశ్వరి సేవా కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు, బ్లడ్ బ్యాంక్ సేవలు, అలాగే విపత్తుల సమయంలో ప్రజల కోసం వారు అందిస్తున్న సహాయం ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమాలు అనేకమంది ప్రాణాలను కాపాడటమే కాకుండా, మానవతా విలువలను గౌరవించే విధానాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. అలాగే, నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ ఇటీవల చరిత్ర సృష్టించిన విషయాన్ని గుర్తుచేశారు. చెస్మేట్ సాల్వార్ 175 పజిల్‌లో ప్రతిభ చూపించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం తెలుగువారికి గర్వకారణమన్నారు.




## కేంద్ర, రాష్ట్రాల నుంచి నిధులు వస్తున్నాయి

- **వినియోగించాల్సిన బాధ్యత అధికారులదే...**
- **అభివృద్ధి పథకాల సమీక్షలో 20 సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్**

**విజయనగరం, మహానాడు:** జిల్లా అత్యధిక గ్రామీణ వ్యవసాయ ఆధారిత ప్రాంతం. 5 లక్షల 20వేల మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తుంటే అందులో 4 లక్షల 60 వేల మంది హెక్టారు కన్న తక్కువ భూమిలో సాగు చేస్తున్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం 2.43 వేలు ఉంటే జిల్లాలో 1.50 లక్షల లోపు ఉందని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. విజయనగరం జిల్లా కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి పైన శనివారం కలెక్టర్ అంబేడ్కర్ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం వికాసిత్ భారత్ 2047 - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంతో పని చేస్తేనే విజయనగరం జిల్లా ప్రస్తుత సవాళ్లను అధిగమించి విజయవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంకా, దినకర్ ఏమన్నారంటే.. పారిశ్రామికరణ చాలా తక్కువగా ఉంది, ఉపాధి హామీ కూలీలుగా 5.94 లక్షల మంది పని చేస్తున్నారు.

జిల్లాలో అక్షరాస్యత శాతం 60 శాతం లోపు మాత్రమే ఉంది, రాష్ట్ర సగటుకన్నా చాలా తక్కువ. జిల్లాలో ఎక్కువ మందికి విద్య, పారిశ్రామికరణ పెంచి తలసరి ఆదాయం పెంచాల్సిన అవసరం ఉంది. ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్, గ్రామీణ సడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం సూర్య ఘర్, కుసుమ్, పీఎం ఆవాస్ యోజన, అమృత్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధుల వినియోగం, ఎస్టీల అభివృద్ధి వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, పర్యాటక రంగ మరియు పారిశ్రామికీకరణ అభివృద్ధి, సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ పురోగతి, విజయనగరం పట్టణ సమస్యల పైన కలెక్టర్‌అ, ధికారులతో సమీక్షించాం.

గత ఐదేళ్ళు ఉపాధి హామీలో మెటీరియల్ కాంపోనెంట్ ఖర్చు చేయక పోవడం వల్ల గ్రామీణ అభివృద్ధి కుంటుబడింది, ఆ పరిస్థితుల నుండి బయట పడాలని అధికారులకు బాధ్యతగా గుర్తు చేశాం. గత అయిదేళ్ళు జల్ జీవన్ మిషన్ దీర్ఘకాలిక నీటి లభ్యత లేకుండా పనులు చేయడం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాలు జిల్లా చేరుకోలేక పోయింది. పట్టణాలలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి సరఫరా కోసం విజయనగరం కార్పొరేషన్ కోసం అమృత్ 1.0 క్రింద 25.63 కోట్లు కేటాయించగా, ప్రతి రోజు 5 మిలియన్ లీటర్ల నీటి సామర్థ్యం తో ఎస్టీపీ నిర్మాణం చేపాడితే, ఇప్పటి వరకు కేవలం 54% పనులు అయ్యాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు అమృత్ 2.0 క్రింద మరో 63 కోట్లు మంజూరు అయ్యాయి.

ఈ నిధులు సద్వినియోగపరిచే బాధ్యత అధికారులదే. మరికొన్ని కేంద్ర, రాష్ట్ర పథకాల తీరుతెన్నులపై సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి, నెలిమర్ల ఎమ్మెల్యే మాధవి, ఎంఎల్సీ ఇందుకూరు రఘురాజు, ఏపీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ బంగారు రాజు, ఉమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ ఛైర్మన్ కావలి గ్రీష్మ, ఉత్తరాంధ్ర ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొర, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఇక చాలు.. చాలు.. మీ పెత్తనం!

- **దేవాలయ భూముల్లో సోలార్ ప్లాంట్ల వద్దు**
- **ఆ భూములకు సర్కారు యజమాని కాదు... కేవలం సంరక్షకురాలిగా ఉండాలి**
- **దేవుని భూముల్లో ఆక్రమణలు తొలగించాలి**
- **విశ్వహిందూ పరిషత్ డిమాండ్**

**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ ప్రభుత్వం దేవాలయ భూములపై సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనపై విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సోలార్ ప్లాంట్ల ముసుగులో దేవాలయ భూములను ఆక్రమించాలనే కుట్రలను వీహెచ్‌పీ ఖండించింది. ఈ మేరకు దేవాలయ భూములపై జరిగే దుర్వినియోగానికి తెరలేపిన ప్రభుత్వాన్ని వెంటనే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వీహెచ్‌పీ డిమాండ్ చేసింది. వీహెచ్‌పీ ప్రతినిధులు ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, దేవాలయ భూములకు ప్రభుత్వం యజమాని కాదని, కేవలం సంరక్షకురాలిగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే, ఇప్పటివరకు ప్రభుత్వం పలు మార్లు దేవాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించడం, మున్సిపల్ అవసరాల కోసం స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడిందని ఆరోపించారు.

### దేవాలయాల భూముల పరిస్థితి దయనీయం

తెలంగాణాలో నమోదైన 9608 దేవాలయాలకు సంబంధించి 2.5 లక్షల ఎకరాల భూమి ఉండగా, వాటిలో చాలా భూములు ఆక్రమణలకు గురైనట్లు వీహెచ్‌పీ పేర్కొంది. హైదరాబాద్ నగరంలోని మహాత్మాగాంధీ బస్ స్టేషన్, బంజారాహిల్స్ దేవాలయ భూములు, భద్రాచలంలో 917 ఎకరాల భూమి వంటి అనేక ప్రాంతాల్లో దేవాలయాల ఆస్తులు దుర్వినియోగానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాల భూముల నుంచి లక్షలాది ఎకరాలను ఆక్రమించి ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు ఇచ్చినట్టు పేర్కొన్నారు. సెక్యులర్ ప్రభుత్వాలు దేవాలయ భూములపై పెత్తనం చెలాయిస్తున్నాయని, హిందూ సమాజానికి న్యాయం చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. దేవాలయ భూముల రక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి అనేక ఉదాహరణలను వీహెచ్‌పీ జాబితా చేసింది.

### సోలార్ ప్లాంట్ల ప్రతిపాదన ఉపసంహరణ

దేవాలయ భూములపై సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని దేవాలయ భూములపై పూర్తి సమాచారం అందించాలని కోరారు.




జస్టిస్ ఏ. వెంకట్రామిరెడ్డి కమీషన్ రిపోర్టును ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అన్యాక్రాంతమైన భూములను వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవాలయ భూములపై ఏర్పాటు చేసిన చర్చిలు, మసీదులను తొలగించాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీ డిమాండ్లను ప్రభుత్వం పట్టించు కోకపోతే, ప్రదర్శనలు చేపట్టి దేవాలయాల రక్షణ కోసం ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఈ సమస్యపై హిందూ సమాజం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చింది. ఈ మేరకు వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.నర్సింహ్మామూర్తి డిమాండ్ చేశారు.

09
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 29, డిసెంబర్ 2024

# తెలుగు నేల పులకిస్తోంది

- ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణపై సీఎం చంద్రబాబు ట్వీట్



**అమరావతి, మహానాడు:** విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారం దరికీ గర్వకారణం. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోంది. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగుభాషాభిమానులకు అందరికీ ధన్య వాదాలు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ.... నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని సీఎం ట్వీట్ చేశారు.

# ఉద్యోగ అవకాశాలతో యువతకు బంగారు భవిష్యత్

- ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నదే లక్ష్యం
- జాబ్‌మేళా ద్వారా జిల్లాలో లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, మహానాడు:** జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ప్రముఖ కంపెనీల సహకారంతో జాబ్ మేళాను నిర్వహించి జిల్లాలో లక్ష మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎంపీ, కలెక్టర్, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేశినేని శివ నాథ్ మాట్లాడారు. ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో




వెనుకబడిన రాష్ట్రానికి ముందుచూపు కలిగిన ముఖ్యమంత్రి ఉండడం అదృష్టమన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి టీసీఎస్, రిలయన్స్, గూగుల్, జిందాల్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు.

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నిరుద్యోగ యువత వారికి ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలుగుతారన్నారు. యువత తనున్నచోటే ఉద్యోగం పొందాలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఐదు సంవత్సరాలలో 25 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి పేదరికాన్ని నిర్మూలించాలని ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. మరో ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు మాట్లా డుతూ చిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నారు.

ఆర్డీవో కావూరి చైతన్య, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయి బాబా, ముమ్మానేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, టెక్ మహేంద్ర ప్రతినిధి లింగరాజు, స్పాన్ స్పేస్ టెక్నాలజీ ప్రతినిధి లక్ష్మి, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



## బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటాం..

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత

**అమరావతి, మహానాడు:** వైఎస్సార్ కడప జిల్లా దిద్దేకుంట గ్రామంలో రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పొలంలోనే భార్యాబిడ్డలతో కలిసి రైతు ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.

వైఎస్ఆర్ జిల్లాలో పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలం దిద్దేకుంట గ్రామానికి చెందిన నాగేంద్ర(40) వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాడన్నారు. శుక్రవారం రాత్రి తన భార్య వాణి(38), కుమార్తె గాయత్రి(12), కుమారుడు భార్గవ్ (11)తో కలిసి నాగేంద్ర ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందన్నారు. రైతు కుటుంబం ఆత్మహత్యపై కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇన్‌ఛార్జి ఎస్పీ విద్యా సాగర్ నాయుడుతో ఫోన్లో మాట్లాడామ న్నారు. తక్షణమే రైతు కుటుంబం ఆత్మహత్య గల కారణాలను విచారించాలని ఆదేశించామన్నారు. బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# ఏపీ ఐఎంఏకు జాతీయ పురస్కారాలు

**హైదరాబాద్, మహానాడు:** ఇక్కడ ప్రారంభమైన ఐఎంఏ 99వ జాతీయ మహాసభలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సభ్యులు పలు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. నంద్యాలకు చెందిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గుర్రాల రవి కృష్ణకు సామాజిక సేవలకు డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారం, నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణుడు డాక్టర్ మధుసూదనరావుకు ఐఎంఏ జాతీయ జీవితకాల సాఫల్య పురస్కారం, ఐఎంఏ కు జాతీయ స్థాయిలో చేసిన సేవలకు తిరుపతికి చెందిన మాజీ జాతీయ సి.జి.పి.డీన్ డాక్టర్ రాయపు రమేష్ డాక్టర్ ఏ.కే.ఎన్. సిన్హా పురస్కారం అందుకున్నారు.

రెండేళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా ఉత్తమ సేవలందించిన డాక్టర్ పోలవరపు ఫణిధర్, అత్యధిక రక్త దాతలతో రక్తదాన శిబిరం నిర్వహించిన కావలి ఐఎంఏకు, ఉత్తమ నగర శాఖ కార్యదర్శిగా గుంటూరు కు చెందిన డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి, మహిళా విభాగం ద్వారా చేసిన సేవలకు అనంతపురానికి చెందిన మాజీ ఐఎంఏ రాష్ట్ర శాఖ మహిళ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ హేమలత,




రాజమండ్రి ఐఎంఏ శాఖ కార్యదర్శి డాక్టర్ పిడుగు విజయభాస్కర్ జాతీయ అధ్యక్షుని ప్రత్యేక ప్రశంసా పురస్కారాలు అందుకున్నారు. ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్, నూతన అధ్యక్షుడు డాక్టర్ బానుషాలి ఈ పురస్కారాలు అందజేశారు.

ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న వారిని ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ జాతీయ సీజీపీ డీన్ డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, ఐఎంఏ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీహరి రావు, రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్.శర్మ, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ కిషోర్, డాక్టర్ మూర్తి, డాక్టర్ శ్రీనివాస్ రాజు, డాక్టర్ సుబ్రహ్మణ్యం అభినందించారు.

## విద్యుత్ ఛార్జీలపై వైసీపీ ధర్నా... విడ్డూరం!

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** విద్యుత్ ఛార్జీల భారానికి కారణమైన వైసీపీ తప్పుడు ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. వైసీపీకి



అధికారం కోల్పోయాక ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. వారు అధికారంలో ఉన్న ఐదేళ్లలో పది సార్లు కరెంటు చార్జీలు పెంచారు... లక్ష కోట్లు ప్రజలపై భారం విధించారు. కమిషన్ కు కక్కుర్తి పడి విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. వారు చేసిన పాపాల పరిహారమే నేడు ప్రజలపై విద్యుత్ భారాలని ఆమె పేర్కొన్నారు. ఆ విషయం ప్రజలకు తెలుసని, ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తే నమ్మే పరిస్థితుల్లో లేరని డాక్టర్ లక్ష్మి హితవు పలికారు.

# ఇక 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్

(మొదటిపేజీ తరువాయి..)

హెల్త్‌కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సీఎం నిర్ణయాంచారు.

ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా...సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సీఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సీఎం సూచించారు.

### కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయం

ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకు వచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సీఎం చర్చించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారు. 2020 తరువాత కాల్ సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్ల ద్వారా సేవలు అందించారు. ప్రభుత్వం నేడు మళ్లీ కొత్తగా టెండర్లకు వెళ్లనున్న నేపథ్యంలో సింగిల్ ఆపరేటర్ ద్వారా మూడు సేవలు చేపట్టాలని నిర్ణయించారు.

ప్రస్తుతం ఉన్న 108 సర్వీసులు అందిస్తున్న 190 అంబులెన్స్‌లు ఫిట్‌నెస్ కోల్పోయాయి. 2016లో కొనుగోలు చేసిన వీటిని మార్చాల్సి ఉంది. ఇందులో 54 వాహనాలు 5 లక్షల కి.మీ కంటే ఎక్కువ తిరిగి ఉండగా.....65 వాహనాలు 4 లక్షల కి.మీపైగా తిరిగాయి. 71 వాహనాలు 2.5 నుంచి 4 లక్షల కి.మీ తిరిగాయి. వీటిని అన్నింటినీ పూర్తిగా మార్చి కొత్తవాహనాలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు.

వీటి కోసం రూ.60 కోట్లు ఖర్చుఅవుతుంది. 104 సర్వీసుల్లో గతంలో ల్యాబ్ టెక్నిషియన్ ఉండేవారు. మైక్రోస్కోప్, స్క్రీనింగ్ పరీక్షలు చేసేవాళ్లు. రాపిడ్ డయాగ్నోస్టిక్ కిట్స్ అందుబాటులో ఉండేవి. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు.

### 108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు

108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని...వీరికి జీతంతో కలిపి అదనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించేం దుకు మహాప్రస్థానం వాహనాలను ఏర్పాటు చేసింది.

అయితే ప్రస్తుతం వాటి సంఖ్య పెంచాల్సి ఉందని అధికారులు తెలపగా సీఎం దానికి కూడా అంగీకరించారు. ఇందులో భాగంగా 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ మాఫియా వంటి ముఠాల ఆగడాలు సాగడానికి వీల్లేదని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ఆత్మీయులను కోల్పోయి బాధల్లో ఉన్న ప్రజలను పీల్చుకుతినే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు.

### ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలు

ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....

ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభిచనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు.

అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 21 క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ. కోటీ 5 లక్షల అందజేత. బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



జాబ్ మేళకు హాజరైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ అందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 29, డిసెంబర్ 2024

## గోదారి గట్టుకి 50 మిలియన్ వ్యూస్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా చుట్టూ ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవెల్ చేరుకుంది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మించిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ సంక్రాంతి కానుకగా జనవరి 14న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సినిమా ఇప్పటికే మ్యూజికల్ ప్రమోషన్స్‌తో సంచలనం సృష్టించింది, మొదటి రెండు పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచాయి. వెరీ ట్యాలెంటెడ్ భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ రమణ గోగుల మధు ప్రియ ప్లజెంట్ వోకల్స్, భాస్కరభట్ల ఆకట్టుకునే సాహిత్యంతో మెస్మరైజింగ్ మెలోడీగా నిలిచింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసే పాట ఫ్యాన్స్ లో ఇన్‌స్టెంట్ ఫేవరేట్ హిట్ గా నిలిచింది. గోదారి గట్టు వెంకటేష్ కెరీర్‌లో ఫాస్టెస్ట్ రికార్డ్ సాధించింది, సీనియర్ హీరోలలో కేవలం3 వారాల్లోనే 50 మిలియన్ వ్యూస్‌ను రీచ్ అయిన ఫాస్టెస్ట్ సాంగ్‌గా నిలిచింది. ఈ ట్రాక్ పాపులారిటీ సోషల్ మీడియా సంచలనంగా మార్చింది, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో, అభిమానులు, ఇన్ఫ్లూయెన్సర్స్ రొమాంటిక్ నంబర్‌పై వారి వోన్ టేక్ ని షేర్ చేస్తున్నారు.





## "డ్రింకర్ సాయి" యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణ పొందడం సంతోషం : మూవీ టీమ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.

"డ్రింకర్ సాయి" సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ బసవ రాజు శ్రీనివాస్ మాట్లాడుతూ - నేను ఈ మూవీకి ప్రొడ్యూసర్ అయినా ఫస్ట్ టైమ్ మీడియా ముందుకు వస్తున్నాను. భారత సేవా సహకార ఫోరమ్ అనే సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా. లాక్ డౌన్ లో నేను చేసిన సేవలకు మాస్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా అనే అవార్డ్ వచ్చింది. పద్మశ్రీ పురస్కారానికి ఫైనల్ లిస్ట్ దాకా నా పేరు వెళ్లింది. ఇలాంటి నేపథ్యమున్న నేను డ్రింకర్ సాయి టైటిల్ తో సినిమా చేసినప్పుడు కొందరు మిత్రులు సందేహాలు వెలిబుచ్చారు. కానీ ఈ సినిమా ద్వారా ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని వారికి చెప్పాను. మంత్రి శ్రీధర్ బాబు మా మూవీ పోస్టర్ లాంఛ్ చేశారు. డ్రింకర్ సాయి సినిమాకు మంచి వసూళ్లు వస్తున్నాయి. మేము పెట్టిన పెట్టుబడి సేఫ్ అయ్యింది. లాభాలు కూడా వస్తాయి. అయితే వీటన్నింటికంటే ఒక మంచి సందేశాత్మక సినిమా చేశామనే సంతృప్తి ఉంది. డైరెక్టర్ కిరణ్ ను సెట్‌లో చూశాను. ఎంతో డెడికేటెడ్ గా, ప్రతిభావంతంగా పనిచేశాడు అన్నారు.



## 'మ్యాడ్ స్క్వేర్' నుండి రెండవ గీతం

'మ్యాడ్ స్క్వేర్' చిత్రం కోసం తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 2023లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే రెండవ భాగంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా 'మ్యాడ్ స్క్వేర్' ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా 'మ్యాడ్' విజయంలో సంగీతం కీలక పాత్ర పోషించింది. దీంతో 'మ్యాడ్ స్క్వేర్' పాటలపై ప్రేక్షకుల్లో ఎంతో ఆసక్తి ఉంది. 'లడ్డు గాని పెళ్లి' అంటూ ఈ చిత్రం నుంచి విడుదలైన మొదటి గీతంకి విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'స్వాతి రెడ్డి' అంటూ సాగే పాటను విడుదల చేసింది చిత్ర బృందం. 'లడ్డు గాని పెళ్లి' తరహాలోనే విన్న వెంటనే కట్టిపడేసేలా ఎంతో ఉత్సహంగా ఈ గీతం సాగింది. మొదటి భాగంలో 'కళ్ళజోడు కాలేజ్ పాప' వంటి బ్లాక్ బస్టర్ పాటతో ఒక ఊపు ఊపిన భీమ్స్ సిసిరోలియో, 'స్వాతి రెడ్డి'తో మరోసారి తన సత్తా చాటారు. రాబోయే రోజుల్లో ఈ పాట తెలుగునాట ఒక ఊపు ఊపడం ఖాయంగా చెప్పవచ్చు.

## "నింద"కి అంతర్జాతీయ స్ట్రీమింగ్‌కి ఆమోదం

వరుణ్ సందేశ్ హీరోగా వచ్చిన థ్రిల్లర్ నింద ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. ఈ చిత్రం ఇప్పుడు ఎమిరేట్స్, మలేషియన్ ఎయిర్‌లైన్స్‌లో ప్రసారం చేయడానికి ఆమోదించారు. దీంతో అంతర్జాతీయ ప్రేక్షకులకు విస్తరించబోతోంది. సెప్టెంబర్ 6న ఈటీవీ విన్‌లో విడుదలైనప్పటి నుంచీ ట్రెండ్ అవుతున్న ఈ మూవీ ఇప్పటికే 35 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ మినిట్స్ క్రాస్ చేసింది. యదార్థ సంఘటనల ఆధారంగా నింద మూవీని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం దర్శకత్వం వహించి, నిర్మించారు. గ్రిప్పింగ్ కథనంతో అందరినీ ఆకట్టున్నారు. ఈ సినిమాలో అన్నీ, శ్రేయ, తనికెళ్ల భరణి, భద్రం వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు.





## జనవరి 3న వచ్చేస్తున్న 'పా.. పా..'

తమిళ బ్లాక్ బస్టర్ మూవీ 'డా..డా' మూవీ తెలుగులో 'పా.. పా..' టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. జనవరి 3న ఈ మూవీ ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల డైరెక్టర్ మారుతి విడుదల చేసిన 'పా.. పా..' మూవీ ట్రైలర్‌కు భారీ రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. గత ఏడాది తమిళంలో విడుదలైన 'డా..డా' మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన 'డా..డా' చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్ అని చెప్పుకోవచ్చు. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.

## గోల్డెన్ స్టార్ గణేష్‌తో కోలాబ్రేట్ అయిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

శాండల్‌వుడ్ గోల్డెన్ స్టార్ గణేష్, తన మూవీ కృష్ణం ప్రణయ సఖి-ఇటీవల 100 రోజులు జరుపుకున్న థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు ఆయన తన అభిమానులకు ఎక్సయిటింగ్ వార్తను అందించారు. గణేష్ అప్ కమింగ్ కన్నడ చిత్రం చ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ49 కోసం ప్రతిష్టాత్మకమైన తెలుగు నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కోలాబ్రెట్ అవుతున్నారు. కార్తికేయ 2, వెంకీ మామ, ఓ బేబీ, ధమాకా న్యూ-సెన్స్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన సహకారం అందించింది. చపీపుల్ మీడియా ఫ్యాక్టరీ49తో, వారు గణేష్ లీడ్ రోల్ లో గొప్ప సినిమాటిక్ ఎక్సపీరియన్స్ అందించడం ద్వారా కన్నడ సినిమా పట్ల తమ నిబద్ధతను చాటారు. టీజీ విశ్వ ప్రసాద్ నేతృత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ హై క్వాలిటీ స్టోరీ టెల్లింగ్, అత్యాధునిక నిర్మాణం ద్వారా కన్నడ సినిమాను మరో లెవల్ కి తీసుకువెళ్ళడానికి అంకిత భావంతో ఉన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144